# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

గురువారం 27, ఫిబ్రవరి 2025 | 16 పేజీలు


# శంభో శివ శంభో..



2 లో..

శివనామస్మరణతో మార్మోగిన రాజన్న ఆలయం

స్వామివారిని దర్శించుకున్న మూడు లక్షల పైచిలుకు భక్తులు

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

అంగరంగ వైభవంగా మహా శివరాత్రి వేడుకలు

**వేములవాడ, ప్రభాతవార్త :** తెలంగాణలోనే అతి పెద్ద శైవ క్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి జాతర వేడుకలు బుధవారం అంగరంగ వైభవంగా జరిగాయి. మహాశివరాత్రి సందర్భంగా ఆలయంలో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం 4గంటలకు ఆలయ శుద్ధి, మంగళవాయిద్యాల తర్వాత సుప్రభాత సేవ నిర్వహించారు. ప్రాతఃకాల పూజా అనంతరం అనువంశిక అర్చకులకు దర్శనాలకు అనుమతించారు. వేకువజాము నుంచే భక్తులు స్వామివారి దర్శనానికి బారులు తీరారు. రాష్ట్ర నలుమూలల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుచి భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి ఒక రోజు ముందే చేరుకున్నారు. శివరాత్రి సందర్భంగా ఆలయంలో ఆర్జిత సేవలను రద్దు చేసి, నిరంతర దర్శనాలను కల్పించారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాటు

15 జిల్లాలో మొత్తం 773 పోలింగ్ స్టేషన్లు

కంట్రోల్ రూమ్ నుండి నిరంతర పర్యవేక్షణ

ప్రశాంతంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి



16లో..




# శంభో శివ శంభో...





**మొదటి పేజి తరువాయి..**

క్యూలైన్ల ద్వారా భక్తులు స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. స్వామివారి దర్శనానికి భక్తులు పోటెత్తారు. దర్శనానికి 10గంటల సమయం పట్టింది. దాదాపు మూడు లక్షల పైచిలుకు భక్తులు స్వామివారిని దర్శించుకున్నారని ఆలయ అధికారులు తెలిపారు. సాయంత్రం 4గంటల నుంచి శివ స్వాములకు దర్శనానికి ప్రవేశం కల్పించారు. మాల ధారణ వేసుకున్న శివ భక్తులు స్వామివారి పాటలు పాడుకుంటూ ఆట పాటలతో ఆలయానికి చేరుకొని స్వామివారిని దర్శించుకున్నారని, శివనామస్మరణతో రాజన్న ఆలయం మార్మోగింది. భక్తులతో ఆలయ ప్రాంగణాలన్ని కిక్కిరిసిపోయాయి. గుడి చెరువులో ఏర్పాటు చేసిన వాహనాల పార్కింగ్ స్థలం వాహనాలతో నిండిపోయింది. సాయంత్రం 6గంటలకు కల్యాణ మండపంలో స్థానాచార్యుల ఆధ్వర్యంలో 365 మట్టి ప్రమిదలతో 11 మంది అర్చకులచే వైభవంగా మహాలింగార్చన గావించారు. రాత్రి 11.30కు స్వామివారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించారు. శివరాత్రి మహోత్సవాలకు హాజరైన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రభుత్వం కోటి 75లక్షలతో అన్ని ఏర్పాట్లు చేశామని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. రాజరాజేశ్వర స్వామి వారి దీవెనలతో ప్రజలంతా సుబిక్షంగా ఉండాలని దేవున్ని కోరినట్లు తెలిపారు.

### ప్రత్యేక ఆకర్షణగా శివార్చన కార్యక్రమం

ఆలయ గుడి చెరువులో సాంస్కృతిక కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. శివార్చన కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రముఖ కళాకారులు శివార్చన కార్యక్రమంలో ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించి భక్తులను మంత్రముగ్ధులను చేశారు.

### జాతరకు భారీ పోలీస్ బందోబస్తు

మహాశివరాత్రి జాతరలో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 1500ల మంది పోలీసులతో భారీ భద్రత చేపట్టారు. జిల్లా కలెక్టర్, ఎస్పీ కాలినడకన ఆలయ పరిసరాల్లో కలియ తిరుగుతూ జాతర జరుగుతున్న తీరును ఎప్పటికప్పుడు పరిశీలించారు. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, ఉత్సవ కమిటీ సభ్యులు, బిజెపి నాయకులు ప్రతాప రామకృష్ణ, బిఆర్ఎస్ నాయకులు చల్మెడ లక్ష్మీనర్సింహ రావు, మనోహర్ రెడ్డి తదితరులు స్వామివారిని దర్శించుకున్నారు.









## సన్నాలు ఇవ్వకుండా దొడ్డు బియ్యమా? స్మగ్లర్లకు ఇతర రాష్ట్రాలకు వరం !

**పరకాల ప్రభాత వార్త :**

ప్రభుత్వం ఆహార భద్రత కార్డుల ద్వారా అందిస్తున్న రేషన్ బియ్యం దొడ్డు రకం కావడంతో ఆ అన్నాన్ని తినలేక పోతున్నారు. పాలకులు ఉచితంగా అందిస్తున్న దొడ్డు రకం బియ్యాన్ని స్మగ్లర్ల కు అందిస్తూ సన్న రకం బియ్యాన్ని కొని తింటున్నారు. కాగా దొడ్డు రకం బియ్యం ఇతర రాష్ట్రాలకు ఆహారాన్ని అందిస్తోంది. కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంత ప్రజలకు ఆ బియ్యం ఇడ్లీ,దోశ లాంటి వంటలలో ఆ ప్రాంత ప్రజలు వరంగా భావిస్తున్నారని, పరకాల ప్రాంతంలో దొడ్డు బియ్యాన్ని బియ్యం మాఫియా డాన్ ఆధ్వర్యంలో కొనసాగుతుందని తెలిసింది. అయితే వీళ్ళు మహిళ ఏజెంట్లను పెట్టుకొని దొడ్డు రకం బియ్యాన్ని కొనుగోలు చేసి ఒక రహస్య గోదాంలో అనుమానం రాని విధంగా డంప్ చేస్తారు. కిలో దొడ్డు బియ్యాన్ని రూ. 7కు ఖరీదు చేస్తారు. పరకాల ప్రాంతంలోని పల్లెల్లో అర్ధరాత్రి సమయంలో నిరుద్యోగ యువతను తీసుకెళ్లి దొడ్డు రకం బియ్యాన్ని సంచులలో నింపి తరలిస్తుంటారని సమాచారం. అంతేకాకుండా దొడ్డు రకం బియ్యాన్ని తినని వారికి రేషన్ కార్డు ద్వారా ముద్ర వేసుకొని కిలోకు రూ. 7 ఇస్తుండడం కూడా గమనార్హం. పరకాల, మొగలపల్లి,చిట్యాల,రేగొండ ప్రాంతాల నుంచి లారీల కొద్దీ దొడ్డు రకం బియ్యం తరలిస్తున్నారు. ఎందుకు సంబంధించి ఒక మాఫియా డాన్ కాళేశ్వరం సిరోంచ ప్రాంతంలో కోట్లు గడిస్తున్నట్లు తెలిసింది. పల్లెల్లో సేకరించిన బియ్యాన్ని భూపాలపల్లి దాటేదాకా బియ్యం మాఫియా డాన్ అధికారులను తన గుప్పిట్లో పెట్టుకున్నట్లు బహిరంగ రహస్యం. కొన్ని సందర్భాల్లో అక్రమంగా తరలిస్తున్న బియ్యాన్ని అడ్డుకునే వారు వస్తే వారి మీద దాడులకు పాల్పడడం ఆ మాఫియా డాన్ రివాజు. కాగా ప్రభుత్వం ఇచ్చే రెండు రకం బియ్యానికి బదులుగా సన్న బియ్యం ఇచ్చినట్లయితే ప్రజలు తినేవారు కాదా అని విజ్ఞులు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఆహార భద్రత రేషన్ బియ్యం దొడ్డు రకం కన్నా సన్న బియ్యానికే ఖర్చు తక్కువ వస్తుందని కేసీఆర్ హయాంలో విజ్ఞులు తెలిపిన పాలకులు ఈ విషయం దృష్టి సారించకపోవడం దురదృష్టకరమని పలువురు అంటున్నా సంక్రాంతికి సన్నాలు కూని రాగాలు తీసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఉగాది చేరువకు వస్తున్నా ఆ కూత మూతపడిపోయిందని పలువురు విమర్శిస్తున్నారు. ఏ పథకమైన సద్వినియోగం అయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు అంటున్నారు. సర్వేజనా సుఖినోభవతి అని వల్లిస్తున్నారు.

## హనుమకొండలో శివనామస్మరణతో మారు మ్రోగిన శైవ క్షేత్రాలు క్షేత్రాలు

***ఫిబ్రవరి 26, ప్రభాతవార్త బాలసముద్రం :***

హనుమకొండలో శివనామస్మరణతో హరహర మహాదేవ శంభో శంకర అంటూ శైవక్షేత్రాలు భక్తులతో కిటకిటలాడాయి. ప్రధానంగా వేయిస్తంభాల గుడి, మరియు స్వయంభు సిద్దేశ్వరాలయాలు తెల్లవారుజాము మూడు



గంటల నుండి శివాభిషేకం చేయుటకు భక్తులు క్యూ కట్టారు. ఆలయాల ప్రధాన అధికారులు భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాటు చేశారు. వేయి స్తంభాల గుడిలో ప్రత్యేక క్యూ లైన్ లో ఏర్పాటు చేశారు. అలాగే స్వయంభు సిద్దేశ్వరాలయంలో కూడా అధికారులు భక్తుల కోసం ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేశారు. వేయి స్తంభాల గుడిలో ఉచిత దర్శనానికి బుధవారం ఉదయం భక్తులకు శివ దర్శనానికి మూడు నుండి నాలుగు గంటల సమయం పట్టింది. హనుమకొండ ప్రధాన రహదారిపై ఉన్న వేయి స్తంభాల గుడి కి భక్తుల తాకిడి ఎక్కువగా ఉండటంతో భారీ వాహనాలను అధికారులు దారి మళ్ళించారు. అలాగే స్వయంభు సిద్దేశ్వరాలయంలో కూడా వేలాది మంది భక్తులు రావడంతో క్యూ లైన్ లో ఉన్న భక్తుల దర్శనానికి రెండు గంటల సమయం పట్టింది. మరో ప్రక్క వేయి స్తంభాల గుడికి, స్వయంభు సిద్దేశ్వరాలయానికి స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కుటుంబ సభ్యులతో రాగా, మాజీ శాసనసభ్యుడు ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ కుటుంబ సభ్యులతో రెండు శైవ క్షేత్రాలను దర్శించుకొని పూజలు జరిపారు. వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య కూడా వేయి స్తంభాల గుడిని, సిద్దేశ్వర ఆలయాలను దర్శించుకున్నారు. వీరితోపాటు నగరంలోని ప్రముఖులు అనేకమంది ఈ రెండు శైవ క్షేత్రాలను దర్శించుకుని పూజలు తెలిపారు

## యువత క్రీడాల వైపు దృష్టి సారించాలి



**హసన్ పర్తి, ఫిబ్రవరి 26,ప్రభాతవార్త.**

పాఠశాల స్థాయి లోనే ప్రతి ఒక్క రు క్రీడాలవైపు దృష్టి సారించాలని యం. సి. ఏ అధ్యక్షుడు కోడెల మురళి తెలిపాడు. హసన్ పర్తి మండల కేంద్రమం లో గత 3రోజులుగా జరుగుతున్నా క్రికెట్ టోర్నమెంట్ లో భాగంగా బుధవారం జరిగిన వెంకటస్వామి ఎ లేవని వర్సెస్ శ్రీకాంత్ ఎలేవేన్ జట్ల మధ్య పోటీలను ప్రారంభించిన మురళి, క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు. నేటి యువత ముఖ్యంగా విద్యార్థులు క్రీడాలకు దూరమై శారీరకంగా, మానసికంగా బలహీనంగా ఉండడం జరుగుతుందని ఆయన ఆవేదన ను వ్యక్తం చేశాడు. ప్రతి ఒక్కరు ఏదో ఒక్క ఆట ధ్వారా ఆట స్థలంనకు రావాలని యువత ను కోరాడు. ఈ టోర్నమెంట్ లో విజేతలకు లక్ష రూపాయలు బహుమతిగా ఇవ్వానునాట్లు మురళి తెలిపాడు. అనంతరం గ్రామ మాజీ సర్పంచి పుల్ల రవీందర్, ఉప సర్పంచి బల్సుకూరి శ్రీనివాస్, నిర్వాహకులు శశికాంత్, దయాకర్, సతీష్, సాంబయ్య (డోలు ), తిరుపతిలు ఇరు జట్ల క్రీడాకారులను పరిచయం చేసుకొని వారికి శుభాకాంక్షలు తెలిపారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నేతలు

***పరకాల ఫిబ్రవరి 26 (ప్రభాత వార్త )***

పరకాల మున్సిపల్ పరిధిలోని ఒకటో వార్డు రజక వాడలోని వైనాల గోపాల్ పెద్ద కుమారుడు కృష్ణ తేజ మంగళవారం రాత్రి రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా మున్సిపల్ ఒకటవ వార్డు మాజీ కౌన్సిలర్ మడికొండ సంపత్ కుమార్, కాంగ్రెస్ నాయకుడు మడికొండ శ్రీను లు బాధిత కుటుంబాన్ని పరా మర్శించారు. బుదవారం మృతుని ఇంటికి వెళ్లిపార్థివదేహాన్ని సందర్శించి, పూలమాలలువేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భం గా బాధిత కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని , అధైర్య పడవద్దని భరోసా ఇచ్చారు.

# సమస్యల పరిష్కారానికే స్ట్రక్చర్ సమావేశం

గోదావరిఖని, ప్రభాతవార్త:



సింగరేణి ఆర్జీ 1 ఏరియాలో కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు స్ట్రక్చర్ సమావేశాన్ని నిర్వహించినట్లు జీఎం డి.లలిత్ కుమార్ తెలిపారు. ఏరియాలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై గుర్తింపు సంఘం ప్రతినిధులతో ఏరియా జీఎం డి.లలిత్ కుమార్ వివిధ విభాగాల అధికారులతో కలిసి బుధవారం స్ట్రక్చర్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గుర్తింపు సంఘం నాయకులు కార్మిక సమస్యలపై జీఎం దృష్టికి తీసుకు వెళ్లారు. జీడికె 1వ ఇంక్లయిన్‌లో సర్వేస్ నుండి అండర్ గ్రౌండ్‌లోకి వెళ్ళే కార్మికులకు అన్ని డిస్ట్రిక్ట్‌లకు టెలిఫోన్ సౌకర్యం లేక చాలా ఇబ్బంది పడుతున్నారని, వెంటనే ఫోన్ సౌకర్యం కల్పించాలని, ఆర్జీ 1లో టెండాల్ యాక్టింగ్ చేస్తున్న జనరల్ మజ్దూర్ కార్మికులకు టెండాల్ యాక్టింగ్ భత్యం చెల్లించడం లేదని, వెంటనే చెల్లించాలని, అదేవిధంగా వారికి ప్రమోషన్లు ఇవ్వాలని, జీడికె 11వ ఇంక్లయిన్ రాణా రూప్ బోల్టర్స్, డ్రిల్ రాడ్స్, డ్రిల్ బిట్లు హోల్ రిటన్ ఇచ్చిన బిట్లకు రంగులు వేసి కొత్తవని చెప్పి ఇస్తున్నారని, మంచి కంపెనీ బిట్లు, రాడ్స్ కొత్తవి ఇవ్వాలని, జీడికె 11వ ఇంక్లయిన్‌లో కార్మికులకు ఏదైనా ప్రమాదం జరిగితే వారిని వెంటనే హాస్పిటల్‌కు తీసుకెళ్లడానికి అంబులెన్స్ సౌకర్యం లేదని, వెంటనే అంబులెన్స్ సౌకర్యం కల్పించాలని, ఎందుకంటే గని నుండి ఏరియా హాస్పిటల్ 13 కిలోమీటర్ల దూరం ఉందని, గనిపై 24 గంటలు అంబులెన్స్ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, ఓసిపి 5లో ఆపరేటర్ల కొరత ఉందని, ఏ గ్రేడ్ వచ్చిన వాళ్లను ట్రాన్స్‌ఫర్ చేయకుండా ప్రాజెక్ట్‌లోనే ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలని మొత్తం పది సమస్యలపై అధికారుల దృష్టికి తీసుకు పోయారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి డిప్యూటీ సెక్రటరి మడ్డి ఎల్లయ్య, సెంట్రల్ సెక్రటరీ స్వామి, రంగు శ్రీనివాస్, ఎస్ఓటూ జీఎం గోపాల్ సింగ్, డిజిఎం పర్సనల్ కిరణ్ బాబు, అధికారులు చంద్ర శేఖర్, కిరణ్ రాజ్ కుమార్, జితేందర్ సింగ్, వరప్రసాద్, రమేష్, రవీందర్ రెడ్డి, వీరారెడ్డి, శ్రావణ్ కుమార్, హన్మంత రావు, ఏఐటియుసి నాయకులు మహేష్, వెంకట రెడ్డి, మల్లికార్జున్, మిట్ట శంకరయ్య తదితరులున్నారు.

## ఆర్జీ 1ను సందర్శించిన రిటైర్డు జీఎంలు

### -రిటైర్డు జీఎంలతో ఏరియా జీఎం సమావేశం

గోదావరిఖని, ప్రభాతవార్త:

సింగరేణి ఆర్జీ 1 ఏరియాను సంస్థ రిటైర్డు జీఎంలు బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా జీఎం కార్యాలయంకు వచ్చిన రిటైర్డు జీఎంలతో ఏరియా జీఎం డి.లలిత్ కుమార్ అధికారులతో కలిసి సమీక్షించారు. ముందుగా రిటైర్డు జీఎంలు ఎల్.భూమారెడ్డి, సాహేబ్ హుస్సేన్, జి.సుదర్శన్ రెడ్డిలను జీఎం డి.లలిత్ కుమార్ శాలువా కప్పి సన్మానించారు. సింగరేణి సంబంధించిన వారి యొక్క అనుభవాలను అధికారులతో రిటైర్డు జీఎంలు పంచుకున్నారు. పదవీ విరమణ అనంతరం కొంత మంది కలిసి పేదల కోసం, ప్రతిభావంతులైన విద్యార్థులు, బాలికల చదువుల కోసం కలిసికట్టుగా ఒక బృందంగా ఏర్పడి వారికి తమ వంతు సహాయం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటూ జీఎం గోపాల్ సింగ్, డిజిఎం పర్సనల్ కిరణ్ బాబు, ఏరియా ఇంజనీర్ దాసరి వెంకటేశ్వర్ రావు, ప్రాజెక్ట్ అధికారి చంద్రశేఖర్, ఏజెంట్ రమేష్, సర్వే అధికారి భాస్కర్, ఎన్విరాన్ మెంట్ అధికారి ఆంజనేయ ప్రసాద్, పర్చేస్ అధికారి బీమా, ఆడిట్ అధికారి మోహన్ రావు తదితరులున్నారు.

## యువకుని ఆత్మహత్య

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :



మండలంలోని చిన్న మెట్పల్లి గ్రామానికి చెందిన ఓ యువకుడు ఆత్మహత్య పాల్పడిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. వివ రాల ప్రకారం చిన్న మెట్ పల్లి గ్రామానికి చెందిన మోత్కూరి సంజయ్ (19) ఇంట్లో ఎవ రూ లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మ హత్యకు పాల్పడ్డాడు. యువకుని ఆత్మహత్యకు కారణాలు తెలియాల్సి ఉంది. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్లు పోలీసులు వివరించారు.

## కళ్యాణ వైభోగమే..

### -కన్నుల పండుగగా శివపార్వతుల కళ్యాణం

ప్రభాత వార్త బీర్పూర్:



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలోని వివిధ గ్రామాలలో కన్నుల పండుగగా శివపార్వతుల కళ్యాణ వేడుకలను కమనీయంగా రమనీయంగా కన్నుల పండుగగా అంగరంగ వైభవంగా ఘనంగా బుధవారం రోజు నిర్వహించారు. మండలంలోని బీర్పూర్ దేవస్థానంలో తుంగూరు గ్రామంలోని శ్రీ గుట్ట రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో, మరియు తుంగూరు పురాతన శివాలయం లో శివపార్వతుల కళ్యాణం నిర్వహించారు. ఆలయ ఆవరణం గుట్ట కింది కళ్యాణమండపంలలో లో ప్రత్యేకంగా వివిధ రకాల పువ్వులతో పెళ్లి పందిరిలు ఏర్పాటు చేసి వేద పండితులు వేద బ్రాహ్మనోత్తములు మధ్య మంత్రోచ్చారణల మధ్య కళ్యాణ్ ఉత్స వం నిర్వహించారు. తలంబ్రాలు కార్యక్రమం ఎల్ల పండుగగా వేలది మంది భక్తులు కళ్యాణ కార్యక్రమంలో పాల్గొని చూసి ఆనందించారు. కళ్యాణ మండపంలో గుడి పరిసరాలు అన్నిచోట్ల శివనామస్మరణతో మార్మోగింది. భక్తులంతా మహ శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని జాగారంతో భగవంతుని నామస్మరనతో తరించిపోయారు. కళ్యాణ అనంతరం ప్రధాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే స్వామివారి రుద్రాభిషేకం కార్యక్రమం నిర్వహణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలోని గ్రామాలలోని యువకులు మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## పేకాట రాయుళ్ల అరెస్టు

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



మండలంలోని పెగడపల్లి గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారని సమాచారం మేరకు బుధవారం స్థానిక ఎస్సై వెంకటేష్ సిబ్బంది తో సంఘ టన స్థలానికి వెళ్ళేసరికి 7 గురు వ్యక్తుల పేకాట ఆడుతూ కన్పించినారు, వారిని పట్టుకునే ప్రయత్నం చేయగా 05 గురు వ్యక్తుల పరారీ అవ్వగా, 02 వ్యక్తుల పట్టుబడినారు. వారి నుండి నగదు రూ.30,240/ డబ్బులు, మూడు మొబైల్ ఫోన్లు, 06 బైకులు స్వాధీన పరచుకుని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు

### భక్తుడి ప్రాణాలు కాపాడిన

## పోత్కపల్లి ఎస్సై రమేష్

ఓదెల ప్రభాతవార్త:



ఓదెల మండలంలోని శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో మహాశివరాత్రి పర్వదినం సం దర్భంగా శ్రీ భ్రమరాంబ మల్లి కార్జున స్వామి దర్శనానికి వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు స్వామి వారి దర్శనానికి వచ్చిన కరీంనగర్ జిల్లా వీణవంక మండలం చల్లూరు గ్రామానికి చెందిన ఒరుసు శ్రీనివాస్ శ్రీ మల్లి కార్జున స్వామి నీ దర్శించుకుని వెళుతున్న సమయంలో ఒక్క సారిగా గుండెపోటుకు గురి కావడంతో అక్కడే ఉన్న పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ గౌడ్ గమనించి సి పి ఆర్ చేసి శ్రీనివాస్ ప్రాణాలను కాపాడి పోలీస్ వాహనంలో ఆసుపత్రికి తరలించారు

## చందుర్తిలో పిచ్చికుక్కల దాడి

### -ఐదుగురికి గాయాలు

చందుర్తి,ఫిబ్రవరి 26: ప్రభాతవార్త:

చందుర్తి మండల కేంద్రంలో పిచ్చికుక్కల బెడద ఎక్కువవుతుంది. కుక్కలు గుంపులు గుంపులుగా స్వైర విహారం చేస్తున్నాయి. పిచ్చికుక్క స్వైర విహారంతో ఐదుగురి పై దాడి చేసిన సంఘటన బుధవారం మండల కేంద్రంలో జరిగింది. గ్రామస్తుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన పవన్ సాయి, రోషన్, దీక్షిత అనే చిన్నారులతోపాటు అమృత, సత్తయ్య లపై దాడి చేసి గాయపరిచింది. బాధితులను చికిత్స నిమిత్తం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పిచ్చికుక్కల బారి నుండి ప్రజలను కాపాడాలని వేడుకుంటున్నారు.

## కుంభమేళాలో మాజీ ఎమ్మెల్యే దంపతులు

పరకాల ఫిబ్రవరి 26 (ప్రభాత వార్త )

మహా కుంభమేళా సందర్భంగా ఉత్తరప్రదేశ్ రాష్ట్రం ప్రయాగ రాజ్ లోని గంగా, యమున,సరస్వతి నదుల త్రివేణి సంగమంలో పరకాల మాజీ శాసనసభ్యుడు చల్లా ధర్మారెడ్డి దంపతులు పుణ్యస్నానం ఆచరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రజలకు మహా శివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు , ఆ భగవంతుని ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. అలాగే మహా శివరాత్రి సందర్భంగా వారణాసిలోని శ్రీ కాశీవిశ్వనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

### పట్టణంలోని శ్రీ మండలేశ్వర స్వామి ఆలయంలో

# అంగరంగ వైభవంగా శివపార్వతుల కళ్యాణం

జగిత్యాల టౌన్, ప్రభాతవార్త:

జగిత్యాల పట్టణంలోని శ్రీ మండలేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి ని పురస్కరించుకొని స్వామివారికి ఉదయాపూర్ పంచామృత అభిషేకాలు భక్తుల సహస్రాలతో నిర్వహించారు. ఈ సందర్భంగా మహాశివరాత్రి ని పురస్కరించుకొని ఆలయాన్ని సర్వంగ సుందరంగా అలంకరించారు. బుధవారం రాత్రి 7 గంటలకు. శివపార్వతుల ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించిన మండపంలో ఆసీనులు



చేసి అంగరంగ వైభవంగా స్వామి అమ్మవారి కళ్యాణాన్ని వేద బ్రాహ్మణోత్తములు తిగుల విశ్వ శర్మ ఆలయ అర్చకులు సిరిసిల్ల పార్థసారథి శర్మ కేదార్ శర్మ కళ్యాణ కార్యక్రమంలో నిర్వహించారు. ఈ కళ్యాణానికి విశేష సంఖ్యలో



భక్తులు పాల్గొని కళ్యాణాన్ని తిలకించి నేర్తానంద భక్తులయ్యారు. అనంతరం భక్తులకు స్వామివారి కళ్యాణ అక్షంతలను తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# హర హర మహాదేవా... శంభో శంకర...

**- ఓం నమఃశివయా... అంటూ మార్మోగిన ఆలయాలు**

**- కనుల పండువగా మహాశివరాత్రి వేడుకలు**

**- భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు**

కోరుట్ల, ప్రభాతవార్త







మాఘ బహుళ త్రయోదశి పర్వదినాన్ని పురస్కరించుకొని మహాశివరాత్రి వేడుకలు కోరుట్ల పట్టణంలో బుధవారం కనుల పండవగా జరిగాయి. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రాచీనా లయం మహాదేవస్వామి దేవాలయంతో పాటూ నగరేశ్వర, శివమార్కండేయ కోటి నవదుర్గ, శ్రీరామేశ్వర, నందీశ్వర, సత్య అభయాంజనేయ స్వామి దేవాలయాలలో ఉదయం నుండి భక్తుల రాకతో కిటకిటలాడాయి. పరమేశ్వరునికి వేదోక్తంగా రుద్ర, నమక, చమకాలతో అభిషేకాలను అర్చకులు నిర్వహించారు. భక్తులు స్వామి వారిని దర్శించుకొని బిల్వపత్రి, గోగుపూలు, కందగడ్డల నివేదనలతో అర్చనలు చే శారు. వేడుకల్లో కోరుట్ల ఎమె ్మల్యే కల్వకుంట్ల సంజయ్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ కోరుట్లనియోజకవర్గ ఇంచార్జీ జువ్వాడి నర్సి ంగరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావులు పాల్గొని ప్రత్యేకపూజలు నిర్వహించుకున్నారు.

### కన్నుల పండువగా శివపార్వతుల కళ్యాణం...

మహాశివరాత్రి సందర్భంగా పట్టణంలోని మహదేవస్వామి, శివమార్కండేయ, నగరేశ్వర, రామేశ్వర ఆలయాలలో శివపార్వతుల కళ్యాణం ఘనంగా జరిగింది. ఈ మేరకు వేదపండితులు శాస్రోక్తంగా శివపార్వతుల కళ్యాణాన్ని నిర్వహించారు. అర్ధరాత్రి లింగోద్భవ కాల ప్రత్యేక పూజలు అన్ని దేవాలయాల్లో జరిగాయి. ఈ కార ్యక్రమాల్లో ఆయా దేవాలయాల నిర్వాహకులు, పలు పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### మండలంలో...

**కోరుట్ల రూరల్ :** మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మండలంలోని సంగెం గ్రామంలో గల సంగమేశ ్వరాలయంలతో పాటూ ఆయా గ్రామాల్లోని ఆలయాల్లో ఉదయం నుండి ప్రత్యేక పూజలు, అభిషేకాలు బుధవారం నిర్వహించారు. సంగెం, నాగులపేట, అయిలాపూర్, యూసుఫ్‌నగర్, పైడిమడుగు శివాలయాల్లో శివపార్వతుల కళ్యాణం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, భక్తులు, పలు పార్టీల, యూత్ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

### మేడిపల్లిలో...

మేడిపల్లి, మండల కేంద్రంలోని శ్రీరాజరా జేశ్వర స్వామి ఆలయంతో పాటూ మండలంలోని రాజలింగంపేట్, తొంబర్రావుపేట్ గ్రామాల్లో బుధవారం మహాశివరాత్రి వేడుకలు ఘనంగా జరిగాయి. ఉదయం 7గంటల నుండి కలషాభిో షకం, పట్టువస్త్రాల సమర్పణ, లింగోద్భవకాలం, బిల్వార్చన చేపట్టారు. కొండాపూర్ గ్రామంలోని సంఘమేశ్వరస్వామి ఆలయంలో, తొం బ్రరావు పేటలోని శివాలయంలో శివపార్వతుల కళ్యాణం కన్నులపండువగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

### కథలాపూర్‌లో...

కథలాపూర్ : మండలంలోని పోతారం గ్రామ శివారులోని లోంకరామేశ్వర ఆలయంతో పాటూ ఆయా గ్రామాల్లో మహాశివరాత్రి ఉత్స వాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాల్లో అర్చకులు ఉదయం నుండి అర్ధరాత్రి వరకు ప్రత్యేకపూజలు, అభిషేకార్చనలు జరిపించారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, భక్తులు, పలు పార్టీల, యూత్ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

---

## కోరుట్ల లో సమస్యలు పరిష్కరించాలని రోడ్డెక్కిన అగ్రికల్చరల్ కళాశాల విద్యార్థులు

కోరుట్ల, ప్రభాతవార్త:





సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ప్రభుత్వ అగ్రికల్చరల్ కళాశాల విద్యార్థులు కోరుట్ల వేములవాడ రహదారి పై ధర్నా రాస్తారో కో బుధవారం చేపట్టారు. కోరుట్లలోని అల్లమయ్య గుట్ట ప్రభుత్వ మహిళా అగ్రికల్చరల్ డిగ్రీ కళాశాల విద్యార్థులు బుధవారం సమస్యలు పరిష్కరిం చాలని కోరుతూ రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు. రెండు సంవత్స రాలుగా హాస్టల్లో సరైన వసతులు, సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. 50 మంది విద్యార్థులు చదువుతున్న కళాశాలలో రెండే బాత్రూంలు ఉన్నాయని, బాత్రూములకు తలుపులు కూడా లేవన్నారు. కళాశాలలో బోధించేందుకు సరైన ఫ్యాకల్టీలు లేరని, యూనివర్సిటీ గుర్తింపు ఉందో లేదో అని అనుమానాలు కలుగుతున్నాయన్నారు. సెమిస్టర్ పరీక్ష పేపర్లు యూనివర్సిటీ నుంచి రావలసి ఉండగా ఇక్కడే అధ్యాపకులు తయారు చేసి మార్కులను కరెక్షన్ చేస్తున్నారని ఆరోపించారు. కళాశాలలో జూనియర్ విద్యార్థులు చేరడం లేదని, విద్యాబోధన సరిగా లేకపోవడంతో మార్కులు తక్కువగా వస్తున్నాయని తమకు డిగ్రీ పూర్తయ్యాక ఉద్యోగాలు ఎలా వస్తాయని ప్రశ్నించారు. ప్రజా ప్రతినిధులు ఉన్నతాధి కారులకు సమస్యలపై ఎన్నిసార్లు విన్నవించిన ఫలితం లేకుండా పోయిందని వాపోయారు. పాత బిల్డింగ్ లో సరైన సౌకర్యాలు లేవని కొత్తగా బిల్డింగు నిర్మించాలని అప్పి రేషన్ ఐకాన్ కళాశాలలో తమకు అడ్మిషన్లు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. తమ సమస్యలు పరిష్కరించే వరకు ఇక్కడి నుంచి కదిలి లేదని భీష్మించుకు కూర్చున్నారు. సుమారు రెండు గంటల పాటు విద్యార్థులు బైఠాయించడంతో ఇరువైపులా వాహనాలు నిలిచిపోయి ట్రాఫిక్కు అంతరాయం కలిగింది. కోరుట్ల నుంచి వేములవాడ జాతరకు వెళ్లే భక్తులు ఇబ్బందులు పడ్డారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఆక్కడికి చేరుకొని విద్యార్థులను సముదాయించి కళాశాల గేటు ఎదుట నిరసన తెలుపుకోవాలని సూచించారు. దీంతో విద్యార్థులు కళాశాల ఎదుట బైఠాయించి నిరసన కొనసాగించారు.

---

## దుబ్బ రాజన్న జాతరలో అధిక ధరలకు బెల్లం, కొబ్బరికాయ రేట్లు

**- పట్టించుకోని అధికారులు**

**తుంగలో కి టెండర్ల ధరలు**

సారంగాపూర్ ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలంలోని పెంబట్లకొనాపూర్ గ్రామ ప్రఖ్యాత శైవ క్షేత్రం శ్రీ దుబ్బ రాజన్న జాతరలో బుధవారం శివరాత్రికి భక్తుల దోపిడీ గురవుతున్నారు టెండర్లు పొం దిన రేట్ల కంటే ఎక్కువగా కొబ్బరికాయ, బెల్లం విక్రయించే హక్కులు పొందిన గుత్తేదారు ఒక కొబ్బరికాయ రూ. 50, కిలో బెల్లం రూ. 100కు అమ్ముతున్నారని .భక్తులు నిలదీశారు, అధికారులు చర్యలు ఏవిధంగా ఉంటాయని భక్తులు అనుకుంటున్నారు



---

# కోరుట్ల వార్త

## ఘనంగా పోతారం లొంక రామేశ్వర స్వామి కళ్యాణం మహోత్సవం

కథలాపూర్ ( ఫిబ్రవరి 26 ప్రభాతవార్త):



కథలాపూర్ మండలం పోతారం గ్రామములో శ్రీ లొంక రామేశ్వర స్వామి దేవస్థానంలో బుధవారం స్వామి వారి కళ్యాణ మహోత్స వం . హోమం కార్యక్రమము ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి మాజీ సర్పంచ్ ఆలయ చేర్మెన్ ధర్మపురి జలందర్ మాజీ ఎంపీటీసీ కథలాపూర్ మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పులి శిరీష హరిప్రసాద్ మాజీ సర్పంచ్ సిరికొండ కవిత మాజీ వార్డు మెంబర్ బత్తుల చంద్రశేఖర్ అన్ని కులాల పెద్ద మనస్సు లు నునావత్ జక్కునాయక్ ఇంద్రాల శ్రీధర్ రాగుల సాయన్న చీరవేణి రెడ్డి సిరికొండ రాములు సల్లం జలందర్ ముస్కెం లక్షణ్ గొర్ల రామకృష్ణ మామిడిపెల్లి ఎర్రన్న బానోత్ రాములు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## కేరళ హైస్కూల్‌లో ఫేర్వెల్ పార్టీ హంగామా

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త:





పట్టణంలోని అయిలాపూర్ రోడ్లో గల కేరళ హైస్కూల్ లో 202425 పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం చాలా అట్టహాసంగా జరిగింది. ఈ సందర్బంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ బాబు, ఎస్ఐ శ్రీకాంత్ లు మాట్లాడుతూ విద్యార్థులు తమ భవిష్యత్ ని ఎలా తీర్చిదిద్దుకోవాలో వివరించారని, మార్చ్ 2025 లొ జరగబోయే పదవ తరగతి బోర్డు పరీక్షలకు ఎటువంటి భయబ్రాంతులకి లోనుకాకుండా పట్టుదలతో చదివి పరీక్షలని వ్రాయాలని, పాఠశాలకు, తల్లితండ్రులకి మంచి పేరు తీసుకురావాలన్నారు. ఎలాంటి పోటీ పరీక్షలలోనైనా సరే నెగ్గాలంటే యువతను ముఖ్యంగా పాడు చేస్తున్న డ్రగ్స్ మొబైల్ ఫోన్స్ కి దూరంగా ఉండాలని, తల్లితండ్రులు కూడా పిల్లలపై నిరంతర పర్యవేక్షణ చేస్తూ ఎలాంటి తప్పుదారి లోకి వెళ్లకుండా శ్రద్ధ వహిస్తూ అవసరమైన సందర్భంలో సున్నితంగా హెచ్చరించాలన్నారు. కేరళ హైస్కూల్ లోనే గత కొన్ని సంవత్స రాలుగా భోదిస్తూ ఇటీవలే ప్రభుత్వ ఉపాధ్యాయులుగా, ఉద్యోగులుగా ఎంపికైన విశ్వనాథ్, కుసుమ నరేష్, రవళి, మధు, రమ, శృతి, కేరళ హై స్కూల్ కరస్పాండంట్ కూతురైనా శ్రీ మరియమ్ ఫాతిమ ఈ మధ్యే విడుదలయినా జూనియర్ లెక్చరర్ (గెజిటెడ్) జూవాలాజి లెక్చరర్ గా ఎంపికైనారు. యువతకి ఆదర్శంగా నిలిచినా వీరందరిని ఇదే సమాశం లొ సభకు విచ్చేసిన ముఖ్య అతిథుల చేతులమీదుగా శాలువాలతో, పూలమాలలతో సత్కరించారు. అనంతరం విద్యార్థులు చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ అలరించాయి. ఈ కార్యక్రమం లో పట్టణ వైద్య నిపుణులు డా. రమేష్ , ఆర్కెడిసి కరస్పాండంట్ అంజయ్యా, పట్టణ పి ఆర్బియం, అరుణోదయ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ పోతని ప్రవీణ్, ఆర్ ఐ మహమూద్ , గ్రీనవుడ్ కరస్పండెంట్ మొయిజ్, రిటైర్డ్ పిఇటీ వెంకటరెడ్డి గంగాధర్, కేరళ హైస్కూల్ కరస్పాండంట్ ఎం.ఏ బారి, ప్రిన్సిపాల్ సెలీనా బారీ, చైర్మన్ ఎం. ఏ హాది తదితరులు పాల్గొన్నారు.

# గ్రాడ్యుయేట్స్ , ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం

**-జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జిల్లాలో స్వేచ్ఛయుత వాతావరణం లో ఎన్నికల నిర్వహణకు పోలీస్ అధికారులు, సిబ్బంది కృషి చేయాలని జిల్లా ఎస్పీ అన్నారు. ఎన్నికల విధుల్లో భాగంగా పోలీస్ అధికారులు,సిబ్బందితో జిల్లా కేంద్రం లోని దేవి శ్రీ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన బ్రీఫింగ్ కార్యక్రమం నిర్వహించారు.ఎన్నికల విధులకు సంబంధించి పోలీసు అధికారులు, సిబ్బందికి ఎన్నికల ప్రాముఖ్యతను వివరిస్తూ, ఎన్నికల విధులు ఏవిధంగా పకడ్బందీగా నిర్వహించాలి అని, సిబ్బంది చేయవలసిన, చేయకూడాని విధుల గురించి జిల్లా ఎస్పీ క్షుణ్ణంగా వివరించారు. ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ... గతంలో జరిగిన అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికలు నిర్వహించడం జరిగిందని అదే స్పూర్తితో ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. పోలింగ్ సిబ్బంది తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాన్ని ఎట్టి పరిస్థితులలోనూ వదిలి వెళ్లరాదన్నారు.ఓటు హక్కును వినియోగించుకోవడానికి వచ్చిన వారితో మర్యాదపూర్వకంగా ఉండాలని, అనవసర విషయాలు చర్చించవద్దన్నారు. పోలింగ్ జరుగుతున్న సమయంలో పోలింగ్ ప్రశాంత వాతావరణానికి భంగం కలిగే ఏ చిన్న సంఘటన ఎదురైన వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలన్నారు. ఓటర్లు ఎవ్వరూ కూడా సెల్ ఫోన్ లు, మందుగుండు సామాగ్రి, ఇంక్ బాటిల్స్, వాటర్ బాటిల్స్, పోలింగ్ బూతు లోనికి తీసుకువెళ్లారాదని, సెల్ఫీలు దిగడం నిషేదం అన్నారు. పోలింగ్ ముగిసిన తరువాత ఉన్నతాధికారాలు ఆదేశాలు లేనిదే ఎవ్వరూ కూడా తమ విధులనుండి వెళ్లరాదన్నారు.ఎవరైనా చట్ట వ్యతిరేఖ కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరంగా కఠినంగా వ్యవహరిస్తామన్నారు. ఎన్నికల సంఘంచే జారీ చేయబడిన నియమాలను పక్కగా అమలు చేస్తామన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగటానికి ఆస్కారం ఉన్న వెంటనే సంబంధిత యస్.హెచ్.ఒ. లకు, రూట్ మొబైలు అధికారికి సమాచారం అంధించాలన్నారు. ఎట్టి పరిస్తుతుల్లోనూ అనాథరైజ్డ్ పర్సన్స్ పోలింగ్ స్టేషన్ లోనికి వెళ్లారాదని సూచించారు. జిల్లాలో మొత్తం (71) పోలింగ్ కేంద్రాల్లో గ్రాడ్యుయేట్స్ మరియు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ జరుగుతుంది అని దీనికి సంబంధించి (233) మంది పోలీసు సిబ్బంది విధులు నిర్వర్తిస్తున్నారు అని అన్నారు. పటిష్టమేనా ఎస్కార్ట్ తో పోలింగ్ సామాగ్రిని పోలింగ్ కేంద్రాలకు తరలించడం జరుగుతుంది (12) రూట్స్ లలో సిబ్బంది అప్రమత్తంగా ఉంటారని, ఇద్దరు డిఎస్పిలతో స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ , (6) సీఐ లతో స్ట్రైకింగ్ ఫోర్స్ టీమ్స్, ఎస్.ఐ లతో (18) పెట్రోలింగ్ టీమ్స్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ భీంరావు, డిఎస్పీలు రఘు చందర్, రాములు, ఎస్ బి ఇన్స్పెక్టర్ ఆరిఫ్ అలీ ఖాన్, సి. ఐ లు వేణుగోపాల్, రవి, రామ్ నరసింహారెడ్డి,సురేష్, రవి,ఆర్.ఐ లు వేణు, మరియు ఎస్.ఐ లు పోలీస్ సిబ్బంది, పాల్గొన్నారు.

# జిల్లాలో 71 పోలింగ్ కేంద్రాలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణంలోని మినీ వివేకానంద స్టేడియం లోని ఎమ్మెల్సీ ఎన్నికలు డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ సెంటర్ ఏర్పాట్లను పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్.బుధవారం రోజున వివేకానంద మినీ స్టేడియం ఎమ్మెల్సీ ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ఏర్పాట్లను క్షేత్రస్థాయి లో రూట్ బస్సు లను పరిశీలించారు. జిల్లావ్యాప్తంగా మొత్తం 71, పోలింగ్ కేంద్రాల్లో 53, పట్టభద్రుల పోలింగ్ కేంద్రాల్లో 20, ఉపాధ్యాయ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. జిల్లాలో మొత్తం పట్టభద్రుల ఓటర్స్ 35000 వేల 280 మంది పట్టభద్రులు ,17 వందల 69, మంది టీచర్స్ ఓటర్ ఉన్నారు అని తెలిపారు. గురువారం ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని అన్నారు. 12 సెక్టర్లలో ప్రతి రూట్ బ్యాలెట్ బాక్సులు డిస్ట్రిబ్యూషన్ చేయడం జరిగిందని అన్నారు.ఎన్నికలలో ఓటర్లు ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రంలో ఓటరు గుర్తింపు కార్డుతో పాటు, కేంద్ర ఎన్నికల సంఘం అనుమతించిన గుర్తింపు కార్డులలో ఏదో ఒకదానిని గుర్తుగా చూపించి ఓటు హక్కు వినియోగించుకోవచ్చని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రత తో 144 సెక్షన్ అమలు ఉంటుందని తెలిపారు.ప్రజాస్వామ్య ఎన్నికల ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో, ఎస్పీ అశోక్ కుమార్, జిల్లా ఎలక్షన్ అధికారులు ఆర్డీవోలు సిబ్బంది పాల్గొన్నారు.

# సహస్ర లింగ ఆలయంలో తాజా మాజీ చైర్ పర్సన్ ప్రత్యేక పూజలు

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ గ్రామం పొలాస సహస్ర లింగాలయంలో మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ వీరి వెంట మాజీ చైర్మన్ గిరి నాగభూషణం మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ పద్మజ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ గ్రామం కల్లేడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం జిల్లా వైద్యాధికారి డా. కె. ప్రమోద్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. ఇందులో భాగంగా ఆసుపత్రి రికార్డులు ఫార్మసీ విభాగంలోని మందులను లేబర్ రూమ్ ల్యాబ్ నిర్వహణ గదులను సందర్శించి పరిశీలించి సిబ్బందికి తగు సూచనలిచ్చారు ఈ కార్యక్రమంలో డా. సౌజన్య ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు

# ఎమ్మెల్సీకి సర్వం సిద్ధం

భీమదేవరపల్లి ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:

నేటి పట్టభద్రుల, టీచర్స్,ఎమ్మెల్సీ ఎన్నికలకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. బుధవారం రోజున మండల కేంద్రంలోని జెడ్ పి హెచ్ ఎస్ ప్రభుత్వ పాఠశాలలో టీచర్స్, పట్టభద్రులకు, ఎమ్మెల్సీ ఎన్నికల లో పాల్గొనే టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలకు 53 ఓటర్లు ఉండగా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు 1364 పట్టభద్రుల ఓటర్లు నిర్వహణకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. ఈ నిర్మాణంలో పిఓలు, ఓపిఓలు, మండల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

# జగిత్యాల వార్త

## ఆలయాల్లో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ప్రత్యేక పూజలు

రాయికల్ ప్రభాతవార్త :



మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి గారు శివ పార్వతులను దర్శించుకొని, రాయికల్ మండలం లోని ఆలయాలలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, వారి కుమారుడు తాటిపర్తి రాంచంద్రరెడ్డికి సాదర స్వాగతం పలికారు.జీవన్ రెడ్డి గారు రాంచంద్ర రెడ్డి గారు ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం ఆలయ అర్చకులు జీవన్ రెడ్డికి శివ పార్వతుల చిత్రపటం తో పాటు తీర్థప్రసాదాలు, ఆశీర్వచనాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాయికల్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మండల నాయకులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు వివిధ హోదాలో ఉన్న నాయకులు పాల్గొన్నారు.

## పటిష్ట బందోబస్త్ మధ్య పోలింగ్ కేంద్రాలకు బ్యాలెట్ బాక్స్‌ల తరలింపు

జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



పట్టభద్రుల , ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికలు సందర్భంగా జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియంలో బుధవారం ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ తో కలిసి ఎస్పీ సందర్శించారు. ఈ యొక్క డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుండి ఆయా ప్రాంతాలకు ఎన్నికల సామగ్రి పటిష్ట పోలీస్ బందోబస్త్ మధ్య తరలించడం జరిగిందని ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా రూటు మొబైల్స్ ను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.

## పౌలస్తేశ్వర స్వామి ఆలయాల్లో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి దంపతుల ప్రత్యేక పూజలు

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ గ్రామం పొలాసాలోని పౌలస్తేశ్వర స్వామి ఆలయాల్లో శివుని మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి అహల్య దంపతులు స్వామిని దర్శించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి దంపతులకు సాదర స్వాగతం పలికారు అనంతరం ఆలయ అర్చకులు జీవన్ రెడ్డి దంపతులకు తీర్థప్రసాదాలు ఆశీర్వచనాలు అందజేశారు

# శివనామ శరణుతో మారుబోయిన ఓంకారేశ్వర ఆలయం

మెట్‌పల్లి అర్బన్ ప్రభాతవార్త:



పట్టణంలోని పలు శివాలయాల్లో భక్తులతో కిటకిటలాడాయి మెట్పల్లి పట్టణం లోని పురాతన ఓంకారేశ్వర శివాలయం ఆలయంలో హర హర్ బోలే శంభో శంకర ఓం నమశివాయ ఓం నమశివాయ అంటూ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని పాలాబి షేకాలు పుష్పాభిషేకలతో భక్తులు శివుని దర్శించుకుని తమ కోరికలు కోరుకు న్నారు భక్తులకు ఎలాంటి ఇబ్బం దులు కలగకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసినట్టు ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు మైలారపు రాంబాబు తెలిపారు. స్వామివారి దర్శించుకున్న జగిత్యాల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు మైలారపు లింబాద్రి కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగా రావు టిపిసిసి డెలికగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు ఓంకారేశ్వర ఆలయ అధ్యక్షులు చాడ సురేష్ ఎలిమి రవి, లక్ష్మీనారాయణ, దొంతుల లక్ష్మీనారాయణ, వాసవి గార్డెన్ అధ్యక్షులు కోట కిరణ్ కుమార్ తదితరులు పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు చేసి స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు ఉదయం నాలుగు గంటల నుండి భక్తులు స్వామి వారిని దర్శించుకోవడానికి వస్తూ ప్రత్యేక అభిషేక పూజలు చేసుకుంటూ స్వామి వారి ఆశీర్వచనాలు తీసుకున్నారు

# వైభవంగా మహాశివరాత్రి పర్వదిన వేడుకలు

## మారుమ్రోగిన శివనామ స్మరణ

ప్రభాతవార్త ఎలిగేడు:





మహాశివరాత్రి సందర్భంగా ఎలిగేడు మండలంలోని శివాలయాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు రాముల పల్లెలోని శ్రీ నాగలింగేశ్వర స్వామి దేవాలయంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు ఉత్సవ విగ్రహాన్ని పురవీధుల్లో ఊరేగించి శ్రీ నాగ లింగేశ్వర స్వామి దేవాలయంలో వేద పండితుల మంత్రోచ్ఛలల మధ్య కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణ మహోత్సవాన్ని తిలకించారు

### భక్తులకు మంచినీటి సౌకర్యం కల్పించని ఆలయ నిర్వాహకులు

మహాశివరాత్రి సందర్భంగా చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారని తెలిసిన ఆలయం నిర్వాహకులు మంచినీటి సౌకర్యం కల్పించకపోవడం పై భక్తులు అగ్రహాము వ్యక్తం చేశారు లక్షల్లో ఆదాయం వస్తున్న భక్తులకు సౌకర్యాలు కల్పించడంలో ఆలయ కమిటీ నిర్లక్ష్యము కనబడింది ఆదాయ మార్గాల మీద ఉన్న శ్రద్ధ సౌకర్యాలు కల్పించడంలో చొరవ చూపడం లేదని భక్తులు ఆరోపిస్తున్నారు గతంలో స్వచ్ఛంద సంస్థలు మంచినీటి సౌకర్యం కల్పించేవారు ఈ శివరాత్రి సందర్భంగా స్వచ్ఛంద సంస్థలు మంచినీటి సౌకర్యం కల్పించకపోవడంతో భక్తులు మంచినీటి కోసం చాలా ఇబ్బందులు పడ్డారు ఇప్పటికైనా ఆలయ నిర్వహకులు అన్ని సౌకర్యాలు కల్పించాలని భక్తులు కోరుచున్నారు.

# శ్రీ మల్లికార్జున స్వామికి పూజలు చేసిన రామగుండం సీపీ

## స్వామి వారి చిత్రపటాన్ని అందేసిన ఆలయ ఈవో

ఓదెల ప్రభాతవార్త:



రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఐపీఎస్.,(ఐజి) పెద్దపల్లి జిల్లాలోని అతిపెద్ద శైవ క్షేత్రము ఓదెల మండలంలో శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా స్వామివారి ని పెద్దపల్లి డీసీపీ చేతన ఐపిఎస్., లతో కలిసి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు స్వామివారి దర్శనానికి వచ్చిన రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ కు ఆలయ అధికారులు ప్రధాన అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు అనంతరం సి పి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు అదేవిధంగా ఆలయ ఈవో బి సదయ్య సిపి శ్రీనివాస్ ను శాలువాలతో సన్మానించి స్వామి వారి చిత్రపటాన్ని అందజేశారు ఈ సందర్బంగా రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ మాట్లాడుతూ..... మహాశివరాత్రి సందర్భంగా ఓదెల జాతరలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ప్రభుత్వ శాఖ ల సమన్వయం తో పూర్తిస్థాయి ఏర్పాట్లు శేషమని తెలిపారు. ఆలయంలో దర్శనం కోసం వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా బారికేడ్లు ఏర్పాటు చేసి వరుస పద్ధతిలో అనుమతించడం జరుగుతుందని, దర్శనం కి వచ్చి వెళ్లే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని, ప్రజలు, భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా దేవుని శీఘ్ర దర్శనం జరిగింది అని ఒక మంచి అనుభూతి తో ఆనందం గా వెళ్లే లాగా చూడాలి అని అధికారులకు సూచించారు. వాహన రాకపోకలకు ఇబ్బంది కలగా కుండా తిరిగి వెళ్లే వాహనదారులకు ట్రాఫిక్ ఇబ్బందులు కాకుండా చూడాలని అధికారులకు సూచించారు ఈ కార్యక్రమం లో పెద్దపల్లి డిసిపి చెతన ఐపీఎస్, పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ , సుల్తానాబాద్ సిఐ సుబ్బారెడ్డి , పెద్దపల్లి సిఐ ప్రవీణ్ కుమార్ పోత్కపల్లి ఎస్ఐ రమేష్, కాల్వ శ్రీరాంపూర్ ఎస్సై వెంకటేష్ పాల్గొన్నారు.

# శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన కుడా చైర్మన్

పరకాల ఫిబ్రవరి 26 (ప్రభాత వార్త )

మహాశివరాత్రిని పురస్కరించుకొని పరకాల నియోజకవర్గం ఆత్మకూరు లోని మహిమాన్విత పంచకూట శివాలయంలో కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి కీ ఆలయ కమిటీ చైర్మన్,పూజారులు స్వాగతం పలికారు. అనంతరం అభిషేకం చేసి,ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఇనగాల మాట్లాడుతూ శివరాత్రి రోజున భక్తి శ్రద్ధలతో శివనామం జపిస్తూ చేపట్టే ఉపవాస దీక్షలు, రాత్రి జాగరణ, పూజలు, అభిషేకాలు వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రతి ఒక్కరిలో ఆత్మశుద్ధిని, పరివర్తనను కలిగిస్తాయని అన్నారు. ప్రజలు భక్తిశ్రద్ధలతో శివరాత్రి పండుగను జరుపుకోవాలని ఈసందర్బంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఇనగాల వెంట మాజీ సర్పంచ్ పర్వతగిరి రాజు, ఆలయ కమిటీ చైర్మన్ వంగాల బుచ్చిరెడ్డి, రేవూరి జైపాల్ రెడ్డి, పాపని రవీందర్, భాషబోయిన సాగర్,వంగాల భగవాన్ రెడ్డి, ఓరుగంటి మహిపాల్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# మెట్‌పల్లి వార్త

# బండ లింగాపూర్‌లో ఈత వనం దగ్ధం

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



మండలంలోని బండలింగాపూర్ గ్రామ గండి హనుమాన్ ఆలయ శివారులో మంగళవారం రాత్రి ఈత చెట్లు దగ్ధమయినట్లు గీత కార్మికులు బుధవారం తెలిపారు. వివరాల్లోకి వెళితే.. గ్రామానికి చెందిన గౌడ కులస్తులు మూడేళ్ల క్రితం 5 ఎకరాల్లో సుమారు 6 వేల వరకు ఈత చెట్లు నాటారు. వాటిపై ఆధారపడి కొద్ది రోజుల నుంచి కళ్ళు గీస్తూ జీవనం సాగిస్తున్నారు.కాగా మంగళవారం రాత్రి ఈత చెట్లు దగ్ధమవుతున్నట్లు గౌడ కులస్తులకు సమాచారం రావడంతో వారంతా అక్కడికి వెళ్లారు. అగ్నిమాపక అధికారులకు సమాచారం ఇవ్వగా ఘటన ప్రాంతానికి వెళ్లి మంటలు ఆర్పారు. అప్పటికే దాదాపు 600 పైగా చెట్లు దగ్ధమైనట్లు గీతా కార్మికులు తెలిపారు. ప్రమాదం ప్రమాదవశాత్తు జరిగిందా లేదా ఏదైనా కుట్రనా.. అనేది విచారణ చేపట్టాలని గీత కార్మికులు కోరుతున్నారు.

# వేములవాడ శ్రీ రాజరాజేశ్వరి స్వామి దేవాలయంలో పూజలు నిర్వహించిన మాజీ మంత్రివర్యులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



మహాశివరాత్రి సందర్భంగా బుధవారం వేములవాడ శ్రీ రాజ రాజేశ్వరి స్వామి దేవా లయం లో పూజలు నిర్వహించిన మాజీ మంత్రివర్యులు మరియు తెలంగాణ రాష్ట్ర మొదటి ఆర్థిక సంఘం చైర్మన్ "జి.రాజేశం గౌడ్" తో ప్రభుత్వ విప్ మరియు వేములవాడ శాసన సభ్యులు"ఆది శ్రీని వాస్" మాజీ తిరుమల తిరుపతి దేవస్థానం జే.ఈ.ఓ మరియు తెలంగాణ ప్రభుత్వ సలహాదారులు "శ్రీనివాస రాజు ఐ.ఏ.ఎస్" దేవాలయ ఉత్సవ కమిటీ మెంబర్ "రాంబాబు గౌడ్" పాల్గొనడం జరిగింది. అనంతరం ఆలయ పూజారులు మాజీ మంత్రి "జి.రాజేష్ గౌడ్" కి వేద ఆశీర్వచనం ఇవ్వడం జరిగింది

# డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను సందర్శించిన జిల్లా ఎన్నికల అధికారి

**-ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి**
**- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

సిరిసిల్ల టౌన్ ప్రభాత వార్త :



పోలింగ్ సామాగ్రిని సరిగా చూసుకొని తరలించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ పట్టభద్రుల, నియోజకవర్గాల ఎన్నికల పోలింగ్ నిర్వహణ కోసం ఎన్నికల సామాగ్రి పంపిణీ నిమిత్తం సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా బుధవారం పరిశీలించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. తాగునీటి, భోజన వసతి, షామియానాలు ఇతర అన్ని వసతులు ఏర్పాటు చేశారు. పీఓ, ఏపీఓ, ఓపీఓల బృందాలన్నీ హాజరయ్యాయా లేదా అని కలెక్టర్ ఆరా తీశారు. బ్యాలెట్ పద్ధతి ద్వారా పోలింగ్ ప్రక్రియను జరిపించాల్సిన తీరు గురించి, వెంట తీసుకెళ్లాల్సిన బ్యాలెట్ పత్రాలు, పోలింగ్ సామాగ్రి గురించి ప్రయోగాత్మకంగా వివరిస్తున్న తీరును గమనించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల విధులు నిర్వహించడానికి వచ్చిన ఏపీవో , పిఓ, ఓపిఓ, మైక్రో అబ్జర్వర్లు, అధికారులు పోలింగ్ లో ఎలాంటి లోటుపాట్లు, గందరగోళానికి తావులేకుండా సిబ్బందికి పోలింగ్ సామగ్రిని పక్కాగా అందించాలని, చెక్ లిస్టు ఆధారంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి నీ జాగ్రత్తగా పరిశీలించుకోవాలని సూచించారు . పోలింగ్ సిబ్బందితో పాటు ఓటింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు నిర్వహించే పోలీసు సిబ్బందిని తరలించేందుకు సిద్ధంగా ఉంచిన బస్సులను పరిశీలించి, సకాలంలో నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది చేరుకునేలా పర్యవేక్షించాలని ఆదేశించారు. పోలింగ్ సామాగ్రి పీ.ఎస్ లకు తీసుకెళ్తున్న సమయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా వెంటనే తమ దృష్టికి తేవాలని సూచించారు. గురువారం ఉదయం 8.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు ఓటింగ్ కొనసాగుతుందని కలెక్టర్ తెలిపారు. బ్యాలెట్ బాక్సులు, పోలింగ్ సామగ్రి పంపిణీ కేంద్రాలను ఏర్పాటు చేసి ఎన్నికల సిబ్బందికి అందించామని అన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుండి సిబ్బంది తమకు కేటాయించిన వాహనాలలో నేరుగా పోలింగ్ స్టేషన్లకు చేరుకుని పోలింగ్ ప్రక్రియ నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేసుకుంటారని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఉంటుందని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు కలిగి ఉన్న వారు ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

## మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులతో ఆలయాలు కిటకిట

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా కేంద్రంలోని మహాశివరాత్రి సందర్భంగా శివాల యాలు భక్తులతో కిటకిట లాడాలి. ఈ సందర్భంగా పట్టణంలోని శ్రీ గుట్ట రాజేశ్వర స్వామి ఆలయం, హరిహరాలయం, మార్కండేయ దేవాలయం, అభయాంజనేయ స్వామి ఆలయం, విశ్వేశ్వర ఆల యం లలో భక్తులు ఉదయం 6 గంటల నుండి క్యూ లైన్ లో నిల్చొని మహాదేవుని దర్శించుకుని అభిషేకాలను స్వస్థలతో నిర్వహించుకున్నారు. అదేవిధంగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి దంపతులు మాజీ మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ మహాదేవుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లా పోలీస్ ఆధ్వర్యంలో శివరాత్రి సందర్భంగా ఇలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా కట్టుదిట్టమైన ఏర్పార్లను చేశారు.

## సంతాన మల్లికార్జున ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ మంత్రి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త;



మహాశివరాత్రి సందర్భంగా బుధవారం సిద్దిపేట లో ని మర్పడగ గ్రామంలో ఉన్న సంతాన మల్లికార్జున స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ మంత్రి వర్యులు తెలంగాణ రాష్ట్ర మొదటి ఆర్థిక సంఘం చైర్మన్ "జి.రాజేశం గౌడ్" అనంతరం మాజీ మంత్రివర్యులు "జి.రాజేశం గౌడ్" ఈ దేవాలయం 1100 సంవత్సరాల క్రితం కట్టినది అని గుడి పూజారుల ద్వారా తెలుసుకోవడం జరిగింది అందరం ఆలయాత్ర ధన పూజారి "డాక్టర్ హరినాథ్ శర్మ" మాజీ మంత్రివర్యులు "జి.రాజేశం గౌడ్" కి వేద ఆశీర్వచనం ఇవ్వడం జరిగింది

## శివనామ స్మరణతో మారుమోగిన శివాలయాలు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:





పట్టణంలోని శివాలయాలు శివనామ స్మరణంతో మారుమవుతున్నాయి. బుధవారం మహాశివరాత్రి పురస్కరించుకొని శివాలయాలలో తెల్లవారుజాము నుండి జలాభిషేకలతో భక్తులు బారులు తీరారు. శివనగర్ శివాలయంలో విగ్నేశ్వర పూజ అనంతరం ఉదయం 6 గంటల నుండి 12 గంటల వరకు నిరంతర జలాభిషేకం నిర్వహించారు. సాయంత్రం అఖండ దీపారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. లింగోద్భావన కార్యక్రమాన్ని 12 గంటలకు నిర్వహించారు. విశ్వనాథ ఆలయంలో ప్రత్యేక పూజలు తో పాటు జలాభిషేక కార్యక్రమాలు నిర్వహించారు

## శివ పూజకు వేళాయే..

ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):

తెలంగాణ రాష్ట్రంలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ప్రముఖ శైవ క్షేత్రాలు అన్ని శివనామస్మరణతో మారుమ్రోగి పోతున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో శివరాత్రి వేడుకలు అత్యంత ఘనంగా జరుగుతున్నాయి. ఖిహర హర మహాదేవ శంభో శంకరఖి అంటూ భక్తజనం ఆలయాలలో ప్రత్యేక పూజలు చేస్తున్నారు. ప్రపంచ వారసత్వ సంపదగా వెలుగొందుతున్న వెంకటాపూర్ మండలం రామప్ప రామలింగేశ్వర స్వామివారి దేవాలయంలో మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా బుధవారం ఉదయం నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు అర్చనలు నిర్వహించారు. శివ నామస్మరణతో మార్మోగిన ఆలయం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయానికి అధిక సంఖ్యలో భక్తులు పోటెత్తారు. బుధవారం ఉదయం 4:30 గంటలకు సుప్రభాతం, 6గంటల నుంచి గణపతి పూజ, ఆఖండ దీపారాధన, పుణ్యహవచనము, అంకురార్పణ, రక్షబంధనం, సామూహిక రుద్రాభిషేకాలు నిర్వహించగా.. బుధవారం ఉదయం నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని రామలింగేశ్వర స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలతో అభిషేకాలు జరిపించారు. యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప ఆలయానికి పర్యాటకుల సంఖ్య పెరగడమే కాకుండా వివిధ ప్రాంతాల నుండి బస్సులు, స్వంత వాహనాలలో రామప్ప ఆలయానికి చేరుకొని భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకొని తమ మొక్కులను చెల్లించుకున్నారు. భక్తుల తాకిడి పెరగడంతో ఆలయంలో శివనామస్మరణతో మార్మోగింది. రాత్రి 10గంటలకు అంగరంగవైభవంగా శివపార్వతుల కల్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. జాగరణ చేపట్టిన భక్తులు రామప్పకు తరలివచ్చి స్వామివారి కల్యాణాన్ని తిలకించారు. అనంతరం జాగరణ, ఉపవాస దీక్షలు చేపట్టిన భక్తులు ఆలయ ఆవరణంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు. కల్యాణం తిలకించారు.

# సిరిసిల్ల వార్త



## భక్తులతో కిక్కిరిసిన శివాలయాలు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:



మండల కేంద్రముతో పాటు వల్లంపట్ల, అనంతగిరి, రేపాక,గాలిపెల్లి తదితర గ్రామాల్లో ఉన్న శివాలయాలు మంగళవారం భక్తులతో కళ కళ లాడాయి .మహా శివరాత్రి జాతర సందర్భంగా భక్తులు వేకువ జామున స్వామి వారి అభిషేక కార్యక్రమంలో పాల్గొని పునీతులయ్యారు . మొదటి రోజు జరిగిన ఉత్సవ కార్యక్రమంలో భక్తులు శివరామ స్మరణతో పులకించిపోయారు .ముఖ్యంగా వల్లంపట్ల గ్రామములో ఉన్న శివాలయములో ఉదయం నుండి సాయంత్రం వరకు సాగిన ఆయా కార్యక్రమాలలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారని ఆలయ కమిటీ పేర్కొంది .

## క్రీడాకారులకు క్రికెట్ కిట్ అందజేత

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:



మండలంలోని పెద్దలింగాపూర్ గ్రామానికి చెందిన కేతిరెడ్డి నవీన్ రెడ్డి గ్రామ క్రీడాకారులకు మంగళవారం క్రికెట్ కిట్ అందించారు . దాదాపు 45 వేల రూపాయలు విలువ చేసే క్రికెట్ సామాగ్రి అందించామన్నారు .గ్రామ యువకులు,క్రీడాకారులు నవీన్ రెడ్డిని అభినందించి సన్మానం చేసినారు. నవీన్ రెడ్డి మాట్లాడుతూ యువత గంజాయి మత్తు వంటి చెడు వ్యసనాలకు దురంగా ఉండాలి, క్రమశిక్షణ గా ప్రవర్తించి అన్ని రంగాల్లో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. ఆటలతో ఆరోగ్యం స్నేహాభావం, క్రమశిక్షణ కి దోహదపడ్తాయని క్రీడ కారులకు సూచించారు. క్రీడల్లో గెలుపు, ఓటములు సహజమని, క్రీడా స్ఫూర్తిని చా టాలని అన్నారు. పాఠశాల, కళాశాల స్థాయి నుంచే క్రీడల్లో రాణించాలని సూచించారు,ప్రతిభ గల క్రీడా కారులకు కొదవలేదని, క్రీడా పోటీల ఏర్పాటు వలన గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారుల నైపుణ్యత బయటకు వస్తుందన్నారు.

# వైభవంగా మహాశివరాత్రి వేడుకలు

**క్షేత్రంలో భక్తుల సందడి**

**ధర్మపురి ప్రభాతవార్త:**

మహాశివరాత్రి పండగ వేడుకల్ని ధర్మపురి





క్షేత్రం తో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో భక్తులు వైభవంగా జరుపుకున్నారు .ఉదయం వేళలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులతో పాటు స్థానిక భక్తులు పవిత్ర గోదావరి స్నానాలు ఆచరించగా గోదావరి తీరమంతా భక్తులతో నిండిపోయింది. స్నానాలు ఆచరించిన అనంతరం గోదావరి మాతాకు పూజలు నిర్వహించిన భక్తులు స్థానిక రామలింగేశ్వర స్వామి ఆలయంతోపాటు శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయాన్ని, ధర్మపురి శివారుణ గల శ్రీ అక్క పెల్లి రాజరాజేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. శివాలయాలలో వేద పండితులు , అర్చకులు శివుడికి అభిషేకం, హారతి, మంత్రపుష్పం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే మండలంలోని నేరెళ్ల గ్రామంలో గల శ్రీ సాంబశివుని ఆలయాన్ని భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకోగా దేవాలయ ప్రాంగణమంతా భక్తులతో నిండిపోయింది. ప్రభుత్వ విప్ , ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్థానిక రామలింగేశ్వర స్వామి ఆలయంతో పాటు శ్రీ అక్క పెల్లి రాజరాజేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఉదయం నుండి రాత్రి వరకు క్షేత్రంలో భక్తుల సందడి కనిపించింది. అలాగే పలు వీధుల్లో ఉంటున్న భక్తుల సౌకర్యం కోసం శ్రీ అక్క పెల్లి రాజరాజేశ్వర స్వామి ఆలయానికి వెళ్లడానికి స్థానిక 11వ వార్డు కౌన్సిలర్ జక్కు పద్మ తన భర్త జక్కు రవీందర్ సహకారంతో ఉచిత వాహన సౌకర్యాన్ని ఏర్పాటు చేయగా, బిజెపి నాయకుడు గాజు భాస్కర్ భక్తుల ప్రయాణం కోసం ఉచిత వాహన సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు. అలాగే రాత్రి వేళలో శివాలయాలలో శివపార్వతుల కళ్యాణ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేద పార్టీలకు చెందిన నాయకులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కట్టుదిట్టంగా ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నిర్వహించాలి

**-కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి కోయ శ్రీ హర్ష**

**-ఎమ్మెల్సీ ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను పరిశీలన**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:**

జిల్లాలో కట్టుదిట్టంగా ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నిర్వహించాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి కోయ శ్రీ హర్ష సూచించారు. బుధవారం పెద్దపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి కోయ శ్రీ హర్ష పరిశీలించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో పోలింగ్ సిబ్బందికి పోలింగ్ సామాగ్రి పంపిణీ చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, పోలింగ్ కేంద్రాల్లో ఉన్న ఓటర్ల సంఖ్య ఆధారంగా అవసరమైన సామాగ్రి సదరు పోలింగ్ కేంద్రాల సిబ్బందికి అప్పజెప్పాలని, సెక్టార్ అధికారులు, పోలింగ్ సిబ్బంది ఎన్నికల నియమ, నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ, పట్టభద్రులు, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సిబ్బందికి పోలింగ్ సామాగ్రి అందజేసే కార్యక్రమాన్ని పరిశీలించడం జరిగిందని, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు జిల్లాలో 36 పోలింగ్ కేంద్రాలు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం 14 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. జిల్లాలో దాదాపు 31 వేల పట్టభద్ర ఓటర్లు, 1100 ఉపాధ్యాయ ఓటర్లు ఉన్నారని అన్నారు. సజావుగా పోలింగ్ జరిగేందుకు సహాయ రిటర్నింగ్ అధికారి ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు పూర్తి చేసామని అన్నారు. పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన సిబ్బందిని నియమించామని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో సీసీ కెమెరా, వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేశామని అన్నారు. ఎండలు దృష్టిలో ఉంచుకొని ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ప్రజలకు అవసరమైన చల్లని నీరు, క్యూలైన్ల వద్ద టెంట్, ఇతర సౌకర్యాలు కల్పించామని అన్నారు. జిల్లాలోని పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేశామని తెలిపారు. గ్రాడ్యుయేట్స్, ఉపాధ్యాయ ఓటర్లందరూ తప్పనిసరిగా ఫిబ్రవరి 27న జరిగే పోలింగ్ లో పాల్గొనేందుకు పోలింగ్ కేంద్రానికి



వచ్చి, వారి ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ పిలుపు నిచ్చారు. జిల్లాలో అత్యధిక పోలింగ్ శాతం నమోదవుతుందని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్నికలలో మనం వేసే ఓటు మన భవిష్యత్తును నిర్దేశిస్తుందని, ఎటువంటి ప్రలోభాలకు గురి కాకుండా ప్రజలు ఆలోచించి, స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ డి.వేణు, రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య, సురేష్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి జిల్లా రవాణా అధికారి రంగారావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# హృది హృదిలో పంచాంక్షరి ప్రణవ నాదం..

**మహాశివరాత్రి సదర్భంగా**

**స్వామి వారికి ప్రత్యేక అభిషేకలు**

**సారంగాపూర్ ప్రభాత వార్త :**

సారంగాపూర్ మండలం లో పెంబట్ల కోనాపూర్ గ్రామ దుబ్బరాజన్న క్షేత్రంలో పంచాక్షరి ప్రనవ నాదం మారుమోగుతుండగా దుబ్బరాజన్న ఆలయం మట్టుభక్తులు జయ జయ మహాదేవ శివ శివ భక్తవ శంకర ఓం నమశ్శివాయ నినాదాలతో దుబ్బ రాజన్న ఆలయం పరవశించి పోయింది దుబ్బ రాజన్న పున్య క్షేత్రంలోమహాశివరాత్రి సందర్బంగా భక్తుల ప్రత్యేక పూజలు అభిషేకాల తో ముక్కంటేశ్వరుడు మురిసి పోయాడు శివ దినాన్ని పురస్కరించుకొని బుధవారం పెంబట్ల కోనాపూర్ దుబ్బరాజన్న ఆలయంలో స్వామి నామా స్మరణ మారు మ్రోగాయి. ఆలయ వేదపండితులు అభిషేకం బిల్వార్చన క్షీరాభిషేకము పంచామృతాభిషేకం కలష స్థాపన తదితర పూజలు అర్చకులు చంద్రశేఖర శర్మ, శ్రీహరి శర్మ, గోవర్ధన శర్మ, సత్యనారాయణ శర్మ, మధు, సాగర్ అర్చకులు ఆలయం లో నిర్వహించారు. భక్తులు కోడె మొక్కులు, గజాస్తులం, గండ దీపం మొక్కులు చెల్లించుకున్నారు. దుబ్బరాజన్నను దర్శించుకున్న ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి .మహ శివరాత్రి సందర్బంగా దుబ్బ రాజేశ్వర స్వామి ని ఆలయం లో మాజీ మంత్రి పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి దంపతులు, ప్రజా ప్రతినిధులు తదితరులు దర్శించుకొని ప్రత్యేక పూజలునిర్వహించారు ఆలయ అధికారులు వారికి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు . ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక దర్మకర్త పోరండ్ల శంకరయ్య, ఈవో వద్దురి అనూష, మాజీ ఎంపిపి కోల జమున శ్రీనివాస్, నాయకులు కొండ్రా రాంచంద్రారెడ్డి, మాజీ నర్సంచులు జమున రాజిరెడ్డి, రాజన్న, శేఖర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.





## వైభవోపేతంగా

## మహాశివరాత్రి పర్వదిన వేడుకలు

**-గోదావరిలో భక్తుల పుణ్య స్నానాలు**

**-పలు ఆలయాల్లో ఎమ్మెల్యే దంపతుల ప్రత్యేక పూజలు**

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో వైభవోపేతంగా బుధవారం మహాశివరాత్రి పర్వదిన వేడుకలు జరిగాయి. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శివనామ స్మరణతో ఈ ప్రాంతం మారుమ్రోగింది. గోదావరిఖనితోపాటు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు స్థానిక గోదావరి నదికి అధిక సంఖ్యలో తరలి వచ్చారు. ఈ సందర్భంగా నదిలో పుణ్య స్నానాలు ఆచరించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు తరలి రావడంతో గోదావరి వద్ద సందడి వాతావరణం నెలకొంది. మహాశివరాత్రిని పురస్కరించుకొని గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలోని జనగామ శ్రీ త్రిలింగ రాజరాజేశ్వర స్వామి ఆలయం, కోదండ రామాలయంలోని శివాలయం, మార్కండేయకాలనీ శివాలయం, పవర్ హౌస్ కాలనీలోని శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయం, పాలకుర్తి మండలంలోని బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయంతోపాటు వివిధ ఏరియాల్లో గల ఆలయాల్లో మహాశివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక పూజల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడంతో ఆలయాలు కిక్కిరిసిపోయాయి. భక్తులు వారి వారి ఇండ్లలో ప్రత్యేక పూజలు నిర్వహించి జాగరణ ఉన్నారు. రాత్రి వేళల్లో శివాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగా, మహాశివరాత్రి సందర్భంగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ మనాలీ ఠాకూర్ దంపతులు జనగామ శ్రీ త్రిలింగ రాజరాజేశ్వర స్వామి ఆలయం, గోదావరిఖని కోదండ రామాలయంలోని శివాలయం, మార్కండేయకాలనీ శివాలయం, పవర్ హౌస్ కాలనీలోని శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయం, పాలకుర్తి మండలంలోని బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయంలో స్వామివార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రామగుండం నియోజక వర్గ ప్రజలను సుభిక్షంగా చూడాలని వేడుకున్నారు.

## శివనామస్మరణతో మార్మోగిన ఆలయాలు

**ఓదెల మల్లనను దర్శించుకున్న అదనపు కలెక్టర్, జడ్జి ,ఎసిపి**

**ఓదెల ప్రభాతవార్త:**



పెద్దపల్లి జిల్లాలోని అతిపెద్ద పురాతన శైవ క్షేత్రమైన ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఉదయం నుండే భక్తులు అధిక సంఖ్యలో రావడంతో ఆలయంలో భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది శ్రీ మల్లికార్జున స్వామి ని దర్శించుకోవడానికి ఆలయానికి వచ్చిన వీఐపీలు అదనపు కలెక్టర్ వేణు, పెద్దపల్లి జూనియర్ సివిల్ జడ్జి ఎన్ మంజుల, పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ యాదవ్ లకు ఆలయ అధికారులు, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు అనంతరం ప్రధాన అర్చక బృందం ఆధ్వర్యంలో విఐపి లు స్వామివారిని దర్శించుకొని అభిషేకాలు , అర్చనలు, ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు వారికి తీర్థప్రసాదాలు అందించారు ఆలయ ఈవో బి సదయ్య ఆలయానికి వచ్చిన విఐపి లను శాలువాళ్లతో సన్మానించి స్వామివారి చిత్రపటాలను అందజేసినారు అదేవిధంగా వివిధ పార్టీల మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించినారు మండలంలోని ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంతో పాటు పోత్కపల్లి, గుంపుల వివిధ గ్రామాలలో ఆలయాల్లో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఆలయాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శివనామ స్మరణతో స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు

# పంచాయతి కార్మికుల జీతాలు వెంటనే చెల్లించాలి

*హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:*

పెండింగ్ లో ఉన్న గ్రామపంచాయతి కార్మికుల జీతాలను వెంటనే చెల్లించాలని సిఐటియు నాయకులు కొప్పుల శంకర్ అన్నారు. బుధవారం హుజురాబాద్ లో గ్రామ పంచాయతి ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ కార్మికుల పెండింగ్ జీతాలు చెల్లించకుంటే దశల వారీగా ఆందోళన పోరాటాలకు సన్నద్ధమవుతామని, ప్రభుత్వం ఇచ్చిన మాట



ప్రకారం ఒకటవ తేదీ నుండి పదవ తేదీలు నేరుగా గ్రామపంచాయతీ కార్మికులకు వారి అకౌంట్ లో జీతాలు చెల్లించాలని, ఇప్పటికి నవంబర్ నుండి జిల్లా వ్యాప్తంగా అనేక గ్రామాలలో రెండు నుంచి ఐదు నెలల వరకు వేతనాలు పెండింగ్ ఉన్నాయని, వివిధ మండలాల నుండి హాజరై పాల్గొన్న మండల నాయకులు తెలిపారని, కాంగ్రెస్ ప్రభుత్వం తన ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా పంచాయతీ కార్మికులకు ఉద్యోగ భద్రత, పర్మనెంట్, కనీస వేతనం చెల్లించాలని, సంవత్సర కాలం దాటుతున్న పరిష్కారం కాలేదని అన్నారు. ఒక్క పైసా కూడా భారం పడని మల్టీ పర్పస్ విధానాన్ని ఇప్పటి వరకు కూడా రద్దు చేయలేదని, లక్షల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్న ప్రభుత్వానికి క్షేత్రస్థాయిలో పనిచేసే పంచాయతీ సిబ్బంది తక్కువ వేతనాలు కూడా ఇచ్చేందుకు నెలనెలా చెల్లించకుండా పంచాయతి కార్మికుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని, ఇది ఎంత వరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రవీందర్ రావు, ఎలుకపెల్లి సారయ్య, మహంకాళి కొమురయ్య, కాశిపాక శంకర్, వడ్లూరి లక్ష్మి నారాయణ, మొలుగూరి ప్రేమ్ కుమార్, గంధసిరి సంపత్, సమ్మయ్య, చంద్రయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ప్రసాద వితరణ

*జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:*

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని జమ్మికుంట పట్టణంలోని శివాలయంలో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ప్రసాద వితరణ కార్యక్రమం



నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు అయితు రమేష్, గుడివాడ వెంకట సతీష్ లు మాట్లాడుతూ... మహాశివరాత్రి పండుగ సందర్భంగా భక్తులు ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తారని చాలా మంది భక్తులు ఉపవాసం ఉంటారని తెలిపారు. వారికి స్వామి వారికి ఇష్టమైన కందగడ్డలను భక్తులకు ప్రసాదంగా అందించడం జరిగిందని వారు తెలిపారు. వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమం నిర్వహిస్తామని, ఆ స్వామివారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ కోశాధికారి రేణిగుంట రాజు, నాయకులు శ్రీనివాస్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటు తో కాంగ్రెస్ నాయకుని మృతి

## -- పాడే మోసిన ఎమ్మెల్సీ వెంకట్...

*వీణవంక, ప్రభాత వార్త:*

వీణవంక మండలం ఎలబాక గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నల్లగోని వీరయ్య (60) కుంభమేళా ను దర్శించుకొని తిరుగు ప్రయాణంలో వస్తుండగా గుండెపోటు తో మృతి చెందాడు. మృతి చెందిన సమాచారాన్ని తమ నాయకుల ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్సీ వెంకట్ హైదరాబాద్ నుండి ఎలబాక గ్రామానికి చేరుకొని మృతుని పార్థివ దేహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించి, మృతికి గల కారణాలను తెలుసుకొని మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చి మనో ధైర్యాన్ని కల్పించి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అనంతరం జరిగిన అంతిమ యాత్ర లో పాడె మోశారు. ఆయన వెంట చింతల శ్యామ్ సుందర్ రెడ్డి, యూత్ అధ్యక్షుడు సురేందర్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ సతీష్, మందల అనిల్ రెడ్డి, తిరుమలేశ్, సందీప్, రంజిత్ రెడ్డి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# శివనామ స్మరణతో మార్మోగిన శివాలయాలు

## -- వైభవంగా శివ పార్వతుల కళ్యాణం...

*వీణవంక, ప్రభాత వార్త:*

మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని వీణవంక మండల కేంద్రంతో పాటు మండలంలోని నర్సింగాపూర్ ఉమామహేశ్వర ఆలయం, చల్లూరులోని మహాలింగేశ్వర స్వామి ఆలయం, మామిడాలపల్లిలోని శివాలయం, పోతిరెడ్డిపల్లి లోని శివాలయంలో బుధవారం శివ నామ స్మరణతో మార్మోగాయి. ఉదయాన్నే భక్తులు స్నానాలు ఆచరించి, నూతన



వస్త్రాలు ధరించి ఆలయాలకు చేరుకొని శివునికి ప్రత్యేక పూజలు చేశారు. ఇదిలా ఉండగా వీణవంక మండల కేంద్రంలోని శివాలయంలో ఏర్పాటు చేసిన సైకత శిల్పం భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది. వేద పండితుడు జగదీశ్వర శర్మ ఆధ్వర్యంలో సుబ్రహ్మణ్య శర్మ మంత్రోచ్ఛరణాల నడుమ గోపూజ, సామూహిక రుద్రాభిషేకాలతో పాటు వివిధ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**-- వైభవంగా శివ పార్వతుల కళ్యాణం...**

వీణవంక మండల కేంద్రంలోని శివాలయంలో, నర్సింగాపూర్ ఉమా మహేశ్వర దేవాలయంలో, మండలంలోని తదితర గ్రామాల్లో బుధవారం శివ పార్వతుల కళ్యాణం వైభవంగా జరిగింది. కాగా వీణవంక శివాలయంలో శివ పార్వతుల కళ్యాణానికి ఆలయ కమిటీ చైర్మన్ రామిడి శ్రీనివాస్ పట్టు వస్త్రాలు తీసుకరాగ భాజభజంత్రీల నడుమ వేద పండితుడు జగదీశ్వర శర్మ, సుబ్రహ్మణ్య శర్మ లు మంత్రోచ్చారణల వందలాది భక్తుల నడుమ కళ్యాణం వైభవంగా జరిగింది.

# కాంగ్రెస్ సీనియర్ నాయకుడికి నివాళులు అర్పించిన ప్రణవ్

*వీణవంక, ప్రభాత వార్త:*

నిఖార్సయిన కాంగ్రెస్ నాయకున్ని కోల్పోవడం బాధ కలిగించదని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. వీణవంక మండలం ఎలబాక గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నల్లగొని వీరయ్య గౌడ్ మంగళవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందగా బుధవారం ప్రణవ్ వారి ఇంటికి వెళ్లి పార్థివ దేహానికి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను



ఓదార్చారు. వీరయ్య కాంగ్రెస్ పార్టీకి విశేష సేవలు అందించారని, వారి సేవలు మరువలేనివని, భవిష్యత్ లో పార్టీ తరపున వారి కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీణవంక మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎలబాక గ్రామ శాఖ నాయకులు పాల్గొన్నారు.

# శివనామస్మరణలతో మార్మోగిన శివాలయాలు

## చిగురుమామిడి శివాలయం లో మంత్రి పూజలు

*చిగురుమామిడి, ప్రభాత వా*

చ్గిగురుమామిడి మండలం లో వివిధ గ్రామాల్లో బుధవారం రోజున మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శివాలయాలు భక్తుల సందడితో శివ నామ స్మరణలతో మారు మోగాయి. మండల కేంద్రంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. చిగురుమామిడి, రామంచ, రేకొండ, సుందరగిరి, చిన్న ముల్కనూర్, నవాబుపేట, ఉల్లంపల్లి గ్రామాల్లో మహాశివరాత్రి పర్వదినాన్ని భక్తులు వైభావంగా భక్తి శ్రద్దలతో జరుపుకున్నారు. ఆలయాలను సర్వంగా సుందరంగా అలంకరించి, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు,



సౌకర్యాలు సిద్ధం చేశారు. అభిషేకాలు, అర్చనలు, శివపార్వతుల కళ్యాణం వంటి కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కొన్ని ఆలయాల్లో భక్తులకు అన్నదాన కార్యక్రమం కూడా ఏర్పాటు చేశారు.




# ప్రత్యేక పూజలు చేసిన మంత్రి పొన్నం, ఎమ్మెల్యే కవ్వం పల్లి...

*తిమ్మాపూర్, ప్రభాత వార్త:*

మహా శివరాత్రిని పురస్కరించుకొని తిమ్మాపూర్ మండలం మహాత్మానగర్ లోని గిరిజా మృత్యుంజయ ఆలయంలో ప్రముఖుల పూజలు. ఉదయాన్నే దర్శనం చేసుకున్న మంత్రి పొన్నం, ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి.. అభిషేక పూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే, విప్ ఆరెపల్లి.. టీఎన్జీఓ రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్, టీఎన్జీఓ జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి, నాలుగో తరగతి సంఘం జిల్లా అధ్యక్షుడు



రామస్వామి ప్రత్యేక పూజల్లో పాల్గొన్న కాళేశ్వరం రిటైర్డ్ ఈఎన్ సీ నల్లా వెంకటేశ్వర్లు, క్వాలిటీ కంట్రోల్ ఎస్ ఈ బుచ్చిరెడ్డి, ఎస్సారెస్పీ క్యాంపు ఈఈ నాగభూషణం, ఈఈ రమేష్, జగన్ తదితరులు.. ఏర్పాట్లను పర్యవేక్షించిన ఆలయ చైర్మన్ చల్ల మోహన్ రెడ్డి, కార్యదర్శి సంగెం లక్ష్మణ్ రావు, కోశాధికారి బాలకిషన్ రావు, సహాయ కోశాధికారి బట్టు కరుణాకర్, పోలు కిషన్, ఒంటెల రవీందర్ రెడ్డి, గాంగారపు రమేష్, ఒంటెల వెంకట్ రెడ్డి, రవి, జగదీష్, చంద్రకళ, వీణ, ధనలక్ష్మి తదితరులు..

# సీతారాంపూర్ లో పిచ్చి కుక్క స్వైర విహారం

## గ్రామంలో అయిదుగురిని కరిచిన వైనం

*చిగురుమామిడి, ప్రభాత వార్త*

చిగురుమామిడి మండలోని సీతారాంపూర్ గ్రామం లో మంగళవారం రోజున రాత్రి సమయంలో పిచ్చి కుక్క దాడి చేసి ఐదుగురు గ్రామస్తులను కరిచి తీవ్ర గాయాలు చేసింది. గ్రామస్తులతో బాటు లేగ దూడ, గేదెను కూడా కరిచి గాయం చేసింది. గాయపడిన వారిలో నారాయణ పురం భాగ్య, అనుమాండ్ల జయపాల్ రెడ్డి, బోట్ల అనూష, బోట్ల చంద్రయ్య, ముసాపురి శివలు ఉన్నారు. చికిత్స నిమిత్తం బాధితులను కరీంనగర్, సిద్దిపేట ఆస్పత్రులకు తరలించినట్లు



గ్రామస్తులు తెలిపారు. ఒకే రోజు ఐదుగురిని పిచ్చి కుక్క కరవడం తో గ్రామస్తులు భయపడుతున్నారు, ఇండ్లకే పరిమితమయ్యారు. గ్రామం లో పిచ్చి కుక్కల సంఖ్య బాగా పెరిగి పోయిందని, వెంటనే అరికట్టకపోతే వృద్దులు, చిన్న పిల్లలు కుక్క కాటుకు గురై ప్రాణాలు పోయే పరిస్థితి దాపురించునున్నదని గ్రామ మాజీ ఉపసర్పంచ్ మహంకాళి కొమురయ్య ఆరోపిస్తున్నాడు. అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని కుక్కల బెడద నుండి తమను కాపాడాలని గ్రామస్తులు

# శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి నీ దర్శించుకున్న ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి

*శంకరపట్నం, ప్రభాతవార్త*

మండలంలోని చింతల పల్లి గ్రామంలో శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామిని బుధవారం బిజెపి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు అంజి రెడ్డికి స్వాగతం పలికి శాలువతో సన్మానం చేసి స్వామివారి ప్రసాదాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి మండల అధ్యక్షులు ఎనుగుల అనిల్, జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దండు కొమురయ్య, నాయకులు పల్లె శివారెడ్డి, దాసరపు నరేందర్, నిమ్మిశెట్టి సంపత్, , రాసమల్ల శ్రీనివాస్ మందాడి జగ్గారెడ్డి చిక్కుల శ్రీకాంత్ బిజిలి సారయ్య, కనకం సాగర్, జంగ జైపాల్, రెమిడి రాజిరెడ్డి, మంద సత్తయ్య, రాజిరెడ్డి, బొజ్జ సాయి ప్రకాష్, బోద సుధాకర్, అనీల్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎండిన గోదావరే కాంగ్రెస్ అసమర్థ పాలనకు నిదర్శనం

**-కెసిఆర్ పాలనలో పదేళ్లు పచ్చగా కళకళలాడిన తెలంగాణ -మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్**

గోదావరిఖని, ప్రభాతవార్త.



ఎండిన గోదావరే కాంగ్రెస్ అసమర్థ పాలనకు నిదర్శనమని రామగుండం మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు. బుధవారం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ గోదావరి నదిని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ నాయకుడు, తొలి సిఎం కెసిఆర్ పాలనలో తెలంగాణ పదేళ్లు పచ్చగా కళకళలాడిరదని, అసమర్థ కాంగ్రెస్ పాలనలో కరువుకు కేరాఫ్ అడ్రస్‌గా మారిందని, నాడు గోదావరి నది నిండుకుండలాగా జల కళ సంతరించుకుంటే, నేడు కాంగ్రెస్ పాలనలో గోదావరి నదిలో నీళ్లు లేక వెలవెలబోతుందని అన్నారు. తొలి సిఎం కెసిఆర్ ఎంతో గొప్పగా కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేసి గోదావరి నదిని నిండుకుండలాగా మార్చారన్నారు. కెసిఆర్ ప్రభుత్వ హయాంలో తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో గోదావరి నదిపై తెప్పాల పోటీలు నిర్వహించామని చెప్పారు. మహాశివరాత్రి పర్వదినం నాడు భక్తులు గోదావరి నది స్నానం ఆచరించడం ఆనవాయితీగా వస్తుందని, కానీ ఇప్పుడు స్నానాలు చేసేందుకు సరైనా నీరు లేక భక్తులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తీసుకు వచ్చిన మార్పు ఇదేనా అని ఆయన ప్రశ్నించారు. అబద్ధాలతో అమలు కానీ హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకన్న, కోడి రామకఅష్ణ, ఆవునూరి వెంకటేష్, రామరాజు తదితరులున్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి

ప్రభాతవార్త కాల్వ శ్రీరాంపూర్:



కాల్వశ్రీరాంపూర్ క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ అన్నారు. మండలంలోని గంగారం గ్రామంలో మూడు మండలాల స్థాయి ఎమ్మెల్యే టికెట్ కప్పు జరుగగా బుధవారం ఓదెల మండలం నాంసానిపల్లి మండలంలోని గంగారం గ్రామానికి చెందిన రెండు టీములు ఫైనల్లో తలపడగా గంగారం విన్నర్ గెలిచింది. ఈ రెండు టీములకు విన్నర్ గా గెలిచిన గంగారం టీంకు పదివేల తో పాటు క్రికెట్ కప్, రన్నర్ గా గెలిచిన నాంసాంపల్లి టీంకు 5000 రూపాయలతో పాటు క్రికెట్ కప్ నో సారయ్య గౌడ్ అందజేశారు. అదేవిధంగా బెస్ట్ మేడి ప్రవీణ్ గంగారం, బెస్ట్ బౌలర్ రాజ్ కుమార్ నాంసాన్ పల్లి, మ్యాన్ ఆఫ్ ది టోర్నమెంట్ ముదురుకోళ్ల రాజకుమార్ గంగారం, బెస్ట్ కీపర్ ఎండి హజారుద్దీన్ గంగారం వారికి షీల్డ్ లు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడాకారులకు నా వంతు సహాయ సహకారాలు ఉంటా యన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఈద సత్యనారాయణ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గా జన వేనసదయ్య, ఎమ్మార్పీ జిల్లా అధ్యక్షుడు అంబాల రాజేందర్, నాయకులు రేకుల రఘు, మేడి అశోక్, బద్రి, ఎండి రహీం ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం

**శివనామస్మరణలతో మారుమ్రోగిన శివాలయాలు**

జూలపల్లి,ప్రభాతవార్త:



మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా పెద్దపల్లి జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్, జూలపల్లి మండల కేంద్రంలో బుధవారం రోజున శివాలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు ఆలయ కమిటీ వారు నిర్వహించగా దేవాలయ నిర్మాణదాత నల్ల మనోహర్ రెడ్డి ,నాయకులు కొంజర్ల వెంకటయ్య తదితరులతో కలిసి శివపార్వతుల కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా రఘువీర్ సింగ్ స్వామి వారి ఆశీస్సులు తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పొలగాని సతీష్, బండి రాజిరెడ్డి, పాతకుల అనిల్, కొప్పుల మహేష్, మేర శ్రీను, మల్లెత్తుల కనుకయ్య, బెజ్జంకి రమేష్, నారగోని శంకరయ్య, కాసర్ల రాజకుమార్, నారగోని శివ, నాయకులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మహిళా పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలని ట్విట్టర్‌లో లేఖ

గోదావరిఖని, ప్రభాతవార్త:

గోదావరిఖనిలో మహిళా పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర డిజిపికి, రామగుండం సిపికి ట్విట్టర్ ద్వారా లేఖ పంపామని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షుడు మద్దెల దినేష్ తెలిపారు. శాంతి భద్రతల పర్యవేక్షణ పెంచడం, నేరాల నియంత్రణ లక్ష్యంగా ఉమ్మడి జిల్లాలో కొత్త ఠాణాలకు ప్రతిపాదనలు సిద్ధమయ్యాయని సమాచారం ఉందని, ఇప్పటికే కొన్ని కొత్త ఠాణాలు ఏర్పాటవగా, కొత్త పోలీసు స్టేషన్లను ఏర్పాటుకు ఉన్నతాధికారులు సిద్ధం చేస్తున్నారని తెలిపారు. గోదావరిఖని మహిళా పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. అదేవిధంగా జిల్లా మంత్రి, రామగుండం ఎమ్మెల్యే కూడా గోదావరిఖనిలో మహిళా పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేసే విధంగా కృషి చేయాలని కోరారు.

## బిజెపి అభ్యర్థులను గెలిపించండి

గోదావరిఖని, ప్రభాతవార్త:



ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలనని పట్టభద్రులను, ఉపాధ్యాయులను బిజెపి అంతర్గాం మండల అధ్యక్షుడు బోడకుండ సుభాష్ కలిసి కోరారు. అంతర్గాం మండలంలోని పెద్దంపేట గ్రామంలో బుధవారం ఆయన మార్నింగ్ వాకర్స్‌ను కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి అభ్యర్థి అంజిరెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఫీజుల రూపంలో నర రూప రాక్షస పాత్ర పోషిస్తున్న అభ్యర్థి ఒక వైపు... సేవ కార్యక్రమాలు చేస్తున్న అభ్యర్థి ఒక వైపు ఉన్నారని, పట్టభద్రులు, ఉపాధ్యాయులు ఆలోచించి ఓటు వేయాలని అన్నారు. ఇండిపెండెంట్ అభ్యర్థిగా ఉన్న ఒక అభ్యర్థి కాంగ్రెస్ గూటిదేనని అన్నారు. ఎన్నడూ గుర్తుకు రాని బిసి కార్డు ఉపయోగిస్తూ పట్టభద్రులను మోసం చేయాలని చూస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తీగుట్ల నవీన్, కొల్లూరి లక్ష్మణ్ తదితరులున్నారు.

## రామగుండం ప్రజలు సుబిక్షంగా ఉండేలా దీవించాలి

**-మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్**

గోదావరిఖని, ప్రభాతవార్త:

రామగుండం నియోజక వర్గ ప్రజలందరూ సుబిక్షంగా ఉండేలా దీవించాలని రామగుండం మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ ఆ పరమ శివున్ని వేడుకున్నారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం ఉదయం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకుని, అభిషేకం, ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేశారు. ఈ సందర్భంగా రామగుండం నియోజక వర్గ ప్రజలందరికీ మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. శివయ్య దివేనాలు ప్రజలందరిపై ఉండాలని, పరమశివుని ఆశీస్సులతో రామగుండం నియోజక వర్గంలోని సకల జనులంతా సుఖ సంతోషాలతో వర్ధిలాలని కోరుకున్నారు.

# పెద్దపల్లి వార్త

## మార్చి 9 నుంచి 14 వరకు శ్రీ వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు

**- బ్రహ్మోత్సవాల కరపత్రాలను ఆవిష్కరించిన సింగరేణి ఆర్జీ 2 జిఎం**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



మార్చి 9 నుంచి 14 వరకు యైటింక్లయిన్‌కాలనీలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు జరుగనున్నాయి. ఈ బ్రహ్మోత్సవాలకు సంబంధించిన కరపత్రాలను సింగరేణి ఆర్జీ 2 జిఎం బి.వెంకటయ్య ఆయన ఛాంబర్‌లో బుధవారం విడుదల చేశారు. మొదటి రోజు నుంచి అభిషేకం, వార్షిక బ్రహ్మోత్సవాల ప్రారంభ కార్యక్రమం, ప్రతిరోజూ సహస్ర నామార్చన, సేవా కాలం, ద్వాజారోహణం, శ్రీవెంకటేశ్వర స్వామి వారి కల్యాణం, స్థాళి పాకము, సుదర్శన హోమం, వసంతోత్సవం, సదస్యం, భేరి పూజా, డోలోత్సవము, గరుడ సేవ, పుత్రకామేస్టీ, రథోత్సవం, సహస్ర దీపాలంకరణ, పూర్ణహుతి, పుష్కరిణిలో చక్రస్నానం, అవభృతము, అన్నప్రసాద వితరణ తదితర కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని వేద పండితులు జగన్నాథ ఆచార్యులు తెలిపారు. ఈ వార్షిక బ్రహ్మోత్సవాల కార్యక్రమాలకు ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జిఎం బి.వెంకటయ్య కోరారు. శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులు ఉద్యోగులపై ఉండి, సింగరేణి సంస్థ మంచి ఉత్పత్తి ఉత్పాదకత సాధించి ఉద్యోగులు సుభిక్షంగా ఉండేలా వారు దీవించాలని జిఎం వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటూ జిఎం ఎం.రాముడు, డిజిఎం వర్క్ షాప్ ఎర్రన్న, డిజిఎం సివిల్ ధనుంజయ, డిజిఎం (ఐఇ) మురళీకృష్ణ, డిజిఎం ఫైనాన్స్ వెంకట రామచంద్ర, జెఇ సివిల్ రాధాకృష్ణ, నాయకులు రాజరత్నం తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఉద్యమ నాయకుడు మార్కపురి తిరుపతి వర్ధంతి

గోదావరిఖని, ప్రభాతవార్త:

ప్రజా ఉద్యమ నాయకుడు, మాజీ కౌన్సిలర్, తన ఇంటి పేరుని సిపిఐగా మార్చుకొని అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించిన మార్కపురి తిరుపతి 9వ వర్ధంతి సభను స్థానిక ఎల్‌బినగర్‌లోని సిపిఐ జెండా వద్ద శాఖ కార్యదర్శి మార్కపురి సూర్య అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గోషికమోహన్, నగర కార్యదర్శి కె.కనకరాజ్ తిరుపతి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజా ఉద్యమ నాయకుడు, నిరంతరం ప్రజా సమస్యల కోసం పోరాడుతూ కమ్యూనిస్టు పార్టీ పక్షాన మొదటిసారి కౌన్సిలర్‌గా ఎన్నికై, ప్రజావాణిని కౌన్సిల్లో విన్నవించిన వ్యక్తి తిరుపతని అన్నారు. అనేక ప్రజా సమస్యలకు పోరాటాల ద్వారా పరిష్కారం చూపిన వ్యక్తి మార్కపురి తిరుపతని అన్నారు. ఎల్‌బి నగర్‌లో నిర్మించబోయే సిపిఐ తిరుపతి స్మారక భవన్ ఆ ప్రాంతంలో ప్రజలకు అండగా, ఉద్యమాలకు నిలయంగా మారాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర సహాయ కార్యదర్శి తాళ్లపల్లి మల్లయ్య, నాయకులు రేణిగుంట్ల ప్రీతం, రాణవేణి సుధీర్ కుమార్, ఆసాల నవీన్, సాదుల శివ, తిరుమల, బూడిద మల్లేష్, రొంటాల లింగయ్య, సదానందం, శ్రీనివాస్, మొండి తదితరులు పాల్గొన్నారు.



# దేశంలోనే అరుదైన దేవాలయం శివకేశవాలయం

**శివుడు కేశవుడు ఎదురెదురుగా ఉన్న ఏకైక దేవాలయం**

**వెయ్యి వసంతాలకు పైగా ఘన చరిత**

**శంభు స్వామి జాతరకు ఆలయం ముస్తాబు**







**చొప్పదండి ప్రభాతవార్త,** చొప్పదండి పట్టణంలో అత్యంత ప్రశస్థి కలిగిన శివకేశవ ఆలయం దేశంలోనే అరుదైన ఆలయంగా విరాజిల్లుతుంది. శివుడు కేశవుడు ఎదురెదురుగా ఉన్న దేవాలయం ఇది ఒక్కటి కావడం విశేషం దేశంలోని పలు ఆలయాలలో శివుడు కేశవుడు ఎదురెదురుగా ఉన్న ఆనవాళ్ల లేవు ఈ ఆలయానికి 1017 సంవత్సరాల ఘన చరిత్ర ఉంది ఇక్కడ లభించిన శాసనాల ప్రకారం 10 17 సంవత్సరాల క్రితం ఈ ఆలయాన్ని నిర్మించినట్లు చారిత్రాత్మక ఆధారాలు ఉన్నాయి. మార్చి 4న శంభో స్వామి జాతర మహోత్సవానికి వివేకానంద యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాట్లను ఘనంగా చేస్తున్నారు ఆలయ ప్రశస్థి వివరాల్లోకి వెళితే.. కళ్యాణి చాళుక్యుల సామ్రాజ్యంలో చొప్పధ్యాండిగా వెలసిలిన ఈనాటి చొప్పదండికి విశిష్ట ప్రాధాన్యత ఉందని ఈ ఆలయ ప్రాంగణంలో లభించిన శాసనాల ద్వారా తెలుస్తున్నది .వీరి కాలంలో చొప్పధ్యాండి కాలక్రమేన సర్పదండి చొప్పదండిగా మార్పు చెందిందని తెలుస్తుంది .ఈ ఆలయంలో చాళుక్యుల కాలం నాటి శాసనాలు లభించాయి చొప్పదండి పట్టణంలోని మేలకుంట సమీపంలో క్రీస్తుశకం 922లో చాళుక్య రాజుల్లో ఆ హావా మల్ల దేవ బిరుదాంకితుడైన రెండవ తైలపుని కాలానికి చెందిన దుగ్గి రాముడు అధికారి కూతురైన అచ్చవ్వ పేరిట ఈ శాసనాలు లభించాయి. ఇరువలేండిగా బిరుదున్న సత్యాశ్రమ కళ్యాణి చాళుక్య ప్రభువు కాలంలో అనే ఆమె క్రీస్తు శకం 1009 లో ఒక శాసనమే ఈనాటి శివకేశవ ఆలయం. ఈ శాసనాన్ని దేవకబ్బే రూపొందించినట్లు చారిత్రక ఆధారాలు ఉన్నాయి ఈ శివకేశవ ఆలయము సువిశాలమైన ప్రాకారాల మధ్య పెద్ద శిలలతో నిర్మించబడినది తూర్పు వైపు ముఖ ద్వారం ఉన్నది గర్భగృహము అర్ధమండపము ఒకదానినానుకొని మరొకటిగా ఉన్న నిర్మాణాల గర్భగృహముపై మెట్లతో కూడుకొని పిరమిడ్ ఆకారంలో క్రమంగా పైకి సన్నగా ఉన్నది ప్రాకారం రాతితో నిర్మించబడినది ప్రాకారం మధ్యలో సురంగ మార్గం ఉండడం ఈ ఆలయ ప్రత్యేకత చెప్పుకుంటారు ఈ దేవాలయమునకు దక్షిణ దిశలో జనమజేయుని కాలము నాటి యజ్ఞం ఉంది అది 11 గజముల వెడల్పు పొడవులతో చతురస్రాకారంగా ఉండడం దీని ప్రత్యేకత అది దేవాలయ కోనేరుగా ప్రచారంలో ఉంది దక్షిణ దిశలో ఈ ఆలయానికి వీరభద్ర స్వామి ఆలయము మండపముకు ఎదురుగా సేద తీరుతున్న నందీశ్వరుడు కొలువై ఉన్నాడు పూర్వికులకథనం ఇక్కడ లభించిన ఆధారాల వల్ల ఇక్కడ శివలింగం ఇసుకతో చేసినదని ప్రసిద్ధి ఈ శివలింగానికి ఎంతో ప్రాముఖ్యత ఉంది ఇంతటి విశిష్టత కలిగిన ఆలయంలో ప్రతి ఏటా పాల్గొన మాస శుద్ధ పంచమి రోజున అనగా మార్చి 4న శంభు స్వామి జాతర మహోత్సవాన్ని నిర్వహిస్తారు ఈ జాతర మహోత్సవానికి చొప్పదండి మండలంతో పాటు చుట్టుప్రక్కల మండలాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వివేకానంద యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రత్యేక చర్యలను చేపడుతున్నారు ఇప్పటికే ఆలయం అన్ని హక్కులతో ముస్తాబయింది శివుడు కేశవుడు ఎదురెదురుగా ఉండడమే ఈ ఆలయ విశిష్టతగా చెప్పుకుంటారు




## శివ కేశవ ఆలయంలో పోటెత్తిన భక్తజనం

చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి పట్టణంలోని శివకేశవ ఆలయంలో భక్తులు దర్శనానికి పోటెత్తారు శివరాత్రి సందర్భంగా శివ కేశవుల దర్శనం కోసం భక్తులు భారీ సంఖ్యలో ఉదయం నుండే బారులు తీరారు ఆలయ అర్చకులు భక్తులకు అభిషేకాలు అర్చన చేసి ఆశీర్వచనాలను అందజేశారు ఈ ఆలయం అత్యంత ప్రాచీనాలయం కావడంతో పాటు శివకేశవులు ఎదురెదురుగా ఉన్న ఆలయం ఇది ఒక్కటే కావడంతో ప్రతి ఏటా శివరాత్రికి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి దర్శనం చేసుకుంటారు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వివేకానంద యూత్ క్లబ్ సభ్యులు ఏర్పాట్లను చేశారు ఈ సందర్భంగా మార్చి 4న జాతర మహోత్సవానికి కూడా ఏర్పాట్లను పూర్తి చేసామని తెలిపారు

## కవిత చెప్పినవన్నీ కాకమ్మ కబుర్లే

**– ఎమ్మెల్సీ కవితపై మండిపడ్డ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**



**వేములవాడ, ప్రభాతవార్త.** ఎమ్మెల్సీ కవిత రాజన్న దర్శనానికి వచ్చి చెప్పిన మాటలన్ని కాకమ్మ కబుర్లేనని వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో రాజన్న ఆలయ అభివృద్ధి జరిగిందనడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. కెసిఆర్ పదేళ్ల పాలనలో వేములవాడ రాజన్నకు చేసిందేమీ లేదని అన్నారు. కవిత ఎవరో చెప్పిన స్క్రిప్ట్ చదివారని ఎద్దేవ చేశారు. ఆనాటి ప్రభుత్వం జాతర వచ్చిందంటే రంగు రంగు బ్రోచర్లతో రాజన్న భక్తులను మోసం చేసిందని అన్నారు. రాజన్న భక్తుడిగా ఆలయ అభివృద్ధికి కృషి చేస్తున్నానని తెలిపారు. 47 కోట్లతో పట్టణంలో ప్రధాన రోడ్లను వెడల్పు చేస్తున్నామని అన్నారు. గుడి చెరువులో మురికి నీరు కలవకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహాయ, సహకారాలతో వచ్చే మహాశివరాత్రి జాతర కల్లా ఆలయ విస్తరణ చేస్తామన్నారు. గత ప్రభుత్వం లాగా పనుల్లో నిర్లక్ష్యం చేయకుండా అభివృద్ధి చేసి చూపిస్తామని అన్నారు.

## వైభవోపేతంగా మహాశివరాత్రి వేడుకలు

కొనరావుపేట, ప్రభాతవార్త.



కొనరావుపేట మండలంలో మహాశివరాత్రి వేడుకలు బుధవారం వైభవోపేతంగా జరిగాయి. మహాశివరాత్రి సందర్భంగా మండలంలోని శివాలయాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. మండలంలోని నిజామాబాద్ గ్రామంలోని రామలింగేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామలింగేశ్వరున్ని భక్తులు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయ కమిటీ అన్నదాన కార్యక్రమం నిర్వహించింది. అదేవిధంగా మండల కేంద్రంలోని మహాదేవ ఆలయంలో శివ కల్యాణం కన్నుల పండుగగా జరిగింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కల్యాణాన్ని తిలకించి తరించారు. వేదపండితులు అనంత శర్మ స్వామివారి కల్యాణాన్ని చేపట్టారు. మహాశివరాత్రి సందర్భంగా శివనామస్మరణతో ఆలయాన్ని మారుమోగాయి. రాత్రి భక్తులు జాగరణ ఉన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి మాస కళ్యాణ మహోత్సవం

..గంగాధర, ప్రభాత వార్త



గంగాధర మండలంలోని గర్శకుర్తి గ్రామంలో మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని స్వయంభు వెలిసిన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం నందు శ్రావణ నక్షత్ర మాస కళ్యాణం మహోత్సవం వైభవంగా జరిపించారు.కల్వకోట వెంకట హైమావతి చంద్రశేఖర రావు (మాజీ సైనికుడు), దూస గంగారాం కుటుంబ సభ్యులు ఆలయ చైర్మన్ కల్వకోట సవిత దేవి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సౌమిత్ రామానుజం స్వామి, మంగయ్య పంతులు వారిచే కళ్యాణం జరిపించినారు, అధిక సంఖ్యలో భక్తులు ప్రజలు పాల్గొన్నారు.కళ్యాణం అనంతరం తీర్థ ప్రసాదం వితరణ చేశారు

## మహాశివరాత్రి ఉత్సవాలను పరిశీలించిన ప్రభుత్వ విప్

**వేములవాడ, ప్రభాతవార్త.** దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో మహాశివరాత్రి సందర్భంగా జరుగుతున్న ఉత్సవాలను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా భక్తులు క్యూలైన్, గుండం, ఆలయాల పరిసరాలను పరిశీలించారు. క్యూలైన్లలో శానిటేషన్ వెనువెంటనే చేయాలని సూచించారు. భక్తులతో మాట్లాడుతూ ఏమైనా ఇబ్బందులు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. రాజన్న భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు. భక్తులకు ఏమైనా ఇబ్బందులు తలెత్తితే వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అలాగే శివ స్వాముల లైన్ పరిశీలించి, స్వాములతో కాసేపు ముచ్చటించారు.



# కెసిఆర్ హయాంలో రూ.250కోట్లతో రాజన్న ఆలయ అభివృద్ధి

- అభివృద్ధి పనులు ఆపకుండా కొనసాగించాలి
- 30 ఎకరాల స్థలం బద్ది పోచమ్మ ఆలయ విస్తరణ కెసిఆర్ ఘనతే
- రాజన్నను దర్శించుకున్న ఎమ్మెల్సీ కవిత

వేములవాడ, ప్రభాతవార్త.





కెసిఆర్ హయాంలోనే రాజన్న ఆలయ అభివృద్ధికి బాటలు పడ్డాయని ఎమ్మెల్సీ కవిత అన్నారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. దర్శనం అనంతరం మీడియాతో మాట్లాడుతూ దేశ ప్రజలందరూ సుబి క్షంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు. శివరాత్రి రోజున వేములవాడ రాజరాజేశ్వర స్వామిని దర్శించుకోవడం పూర్వ జన్మ సుకృతం అన్నారు. వేములవాడ రాజరాజేశ్వర స్వామిని ఆంధ్ర పాలకులు బదునాం చేశారని, రాజన్నను దర్శించుకుంటే పదవులు పోతాయని అపోహలు కల్పిస్తే కెసిఆర్ ఆ అపోహను తొలగించారని చెప్పారు. దేవాలయ అభివృద్ధి కోసం గుడి చెరువులో 30 ఎకరాల స్థలాన్ని, బద్ది పోచమ్మ ఆలయానికి ఎకరం స్థలాన్ని సేకరించిన ఘనత కెసిఆర్‌కే దక్కుతుందని అన్నారు. ప్రభుత్వాలు మారిన అభివృద్ధి పనులు కొనసాగించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రస్తుతం గుడి చెరువులో అభివృద్ధి పనులు ఆగిపోవడం బాధాకరమని అన్నారు.

కెసిఆర్ ప్రభుత్వంలో సిరిసిల్లను జిల్లాగా ఏర్పాటు చేసి ఎంతో అభివృద్ధి చేశాడని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం చేనేత కార్మికులను పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. సిరిసిల్లను ఉరిశాలగా మార్చుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సిరిసిల్లలో కెటిఆర్ ఫొటో పెట్టుకున్న టీ స్టాల్‌ను తొలగించి కలెక్టర్ కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను బెదిరిస్తూ కేసులు పెడుతుందని అన్నారు. కార్యకర్తలు అధైర్యపడవద్దని, అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో వేములవాడ నియోజక వర్గ టిఆర్ఎస్ పార్టీ ఇన్‌ఛార్జి చల్మెడ లక్ష్మీనర్సింహ రావు, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలున్నారు.

# మహిమగల దేవుడు వేములవాడ రాజన్న

- మోడీ సందర్శనతో దేశ ప్రజలు వేములవాడకు వెళ్లాలనుకుంటున్నారు
- శివరాత్రి రోజున రాజన్నను దర్శించుకున్న కేంద్ర మంత్రి బండి సంజయ్

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ రాజన్న ఎంతో మహిమ గల దేవుడని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని వేములవాడ రాజన్నకు పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. దర్శనమనంతరం స్వామివారి కల్యాణ మండపంలో ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వచనం చేసి స్వామివారి ప్రసాదాలను అందజేశారు. అనంతరం బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ ప్రతి శివరాత్రి వేములవాడ రాజన్నను దర్శించుకుంటానన్నారు. దక్షిణ కాశీగా పిలువబడే వేములవాడ రాజన్న ఆలయానికి రాష్ట్రం నుంచ కాకుండా దేశం నలుమూలల నుంచి భక్తులు వస్తారని చెప్పారు. వేములవాడ రాజన్న మోస్ట్ పవర్ఫుల్ దేవుడని, ప్రధాన మంత్రి మోడీ రాజన్నను దర్శించుకున్న తర్వాత దేశ వ్యాప్తంగా ఒక చర్చ జరిగిందని అన్నారు. ఇప్పుడు దేశం నుంచి ప్రజలు వేములవాడ రావాలనుకుంటున్నారని అన్నారు. మహావివరాత్రి ఏర్పాట్లు బాగున్నాయని ఆలయ అధికారులను, సిబ్బందిని అభినందించారు. ఇదే స్ఫూర్తితో జాతర పూర్తయ్యే వరకు భక్తులకు సేవలు కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట బిజెపి మాజీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప





రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్, బిజెపి నాయకులు, కార్యకర్తలున్నారు.

## ఖమ్మం ,నల్గొండ ,వరంగల్ టీచర్స్ ఎమ్మెల్సీ ఓటర్లకు పిఆర్టియు మద్దతు

### తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రావులకార్ వెంకటేష్ (ఆర్కే)

ప్రభాత వార్త ఏల్కతుర్తి



ఖమ్మం ,నల్గొండ ,వరంగల్ టీచర్స్ ఎమ్మెల్సీ ఎలక్షన్లలో ఓటు వేయబోతున్న వివిధ యాజమాన్యాల లో పనిచేయుచున్న. ప్రొఫెసర్లకు ,లెక్చరర్లకు , కేజీవీబీ ,మోడల్ స్కూల్ ,సోషల్ వెల్ఫేర్ ప్రిన్సిపాల్ లకు ,స్కూల్ అసిస్టెంట్లకు ప్రభుత్వ ,ప్రైవేటు పాఠశాలలో పనిచేసే గెజిటెడ్ హెడ్మాస్టర్లకు ,అసిస్టెంట్లకు, తెలుగు ,హిందీ పండిట్లకు ,పీఈటీలకు పిఆర్టియు తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు హనుమకొండ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రావుల కార్ వెంకటేష్ ఈ సందర్భంలో అభినందనలు తెలుపుకుంటూ మాట్లాడారు. కుల మత వర్గ విభేదం లేని బడుగు బలహీన , అన్ని సామాజిక వర్గాల ఉపాధ్యాయులకు విశేషమైన సేవలను అందించిన,గతంలో ఎమ్మెల్సీగా పనిచేసి ఎమ్మెల్సీగావీరు పని చేసిన కాలంలో పొందినవేనని ఈ క్రమంలోమహిళా ఉపాధ్యాయులకు గుర్తు చేశారు. రవీందర్ అన్న తన ఉపాధ్యాయ సర్వీసులో మరియు ఎమ్మెల్సీ సర్వీసులో అంకితభావంతో పనిచేసినటువంటి మచ్చలేని, అవినీతి , లేనివ్యక్తి అని ఈ సందర్భంగా తెలిజేశారు.

## స్వచ్ఛ సర్వేక్షణ్2024 లో జాతీయ స్థాయిలో గ్రేటర్ వరంగల్ కు 4వ ర్యాంకు

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త



స్వచ్ఛ సర్వేక్షణ్2024 (ప్రస్తుతం) సిటిజన్ ఫీడ్ బ్యాక్ విభాగం (పౌరుల స్పందన) జాతీయ స్థాయి లో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కు ప్రస్తుతం 4 వ స్థానం దక్కి ముందంజలో ఉన్నాము. దేశవ్యాప్తంగా టాప్ 100 యు ఎల్ బి లు సిటిజన్ ఫీడ్ బ్యాక్ లో సాధించిన స్కోరు ఆధారం గా కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన ర్యాంకుల్లో గ్రేటర్ వరంగల్ కు 33,833 మంది నగర వాసులు బల్దియా అందిస్తున్న సేవల పై సానుకూలంగా స్పంధించి అభిప్రాయాలు తెలియజేసిన నేపథ్యం లో ఈ విభాగం లో 4వ ర్యాంకు లో కొనసాగుతుంది. బల్దియా కంటే ముందు వరుసలో ఆంధ్ర ప్రదేశ్ నుండి విజయవాడ విశాఖ పట్నం తో పాటు మహారాష్ట్ర నుండి పింప్రి చించ్వాడ్ తొలి మూడు స్థానాల్లో కొనసాగుతున్నాయి. నగర ప్రజలు ఇదే స్ఫూర్తిని కొనసాగించాలి బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే సిటిజన్ ఫీడ్ బ్యాక్ లో నగరానికి 4 వ స్థానం దక్కడం పట్ల కమిషనర్ హర్షం వ్యక్తం చేస్తూ మార్చి మొదటి వారం వరకు ఫీడ్ బ్యాక్ ఇవ్వవచ్చునని ఇందులో పెద్ద సంఖ్యలో నగర వాసులు పాల్గొని ఈ విభాగం లో మొదటి స్థానం దక్కేలా అభిప్రాయాలు అందజేయాలని తద్వారా స్వచ్ఛ సర్వేక్షణ్2024 లో ఉత్తమ ర్యాంకు సాధనకు ఫీడ్ బ్యాక్ దోహదం చేసే అవకాశం ఉంటుందని తెలిపారు.




## ప్రాథమిక పాఠశాలలో సరస్వతీ విగ్రహం ఏర్పాటు

చందుర్తి,ఫిబ్రవరి 26: ప్రభాతవార్త:



చందుర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో బుధవారం సరస్వతి విగ్రహ ప్రతిష్ట చేశారు.1992-1993 పదవ తరగతి పూర్వ విద్యార్థులు విగ్రహ ప్రతిష్టనకు సహకరించగా, గతంలో పాఠశాల ఉపాధ్యాయుడిగా పని చేసిన చందనగిరి దేవయ్య కుమారుడు చందనగిరి హరికృష్ణ పాఠశాల పై మమకారంతో సరస్వతిదేవీ విగ్రహ ఏర్పాటుకు కృషి చేశారు. ఈ సందర్భంగా హరికృష్ణ మాట్లాడుతూ పాఠశాల పై మమకారంతో విగ్రహ ఏర్పాటుకు సహకరించిన పుర్వ విద్యార్థులు,స్నేహితులకు, గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య,సింగిల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, నాయకులు సిరికొండ శ్రీనివాస్, కత్తి తిరుపతి గౌడ్, రాచర్ల రాము,చిర్రం తిరుపతి, గుగ్గిళ్ళ గంగాధర్ గౌడ్, చిలుక భూమేష్, రవీందర్ రెడ్డి, తిరుపతి రావు, పూర్వ విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## వరంగల్ లో మంత్రి పొన్నంప్రత్యేక పూజలు

### ఆలయ అభివృద్ధికి సహకరిస్తా పివిసోదరునికి హామీ

### నీటి సమస్యను అధికారులే పరిష్కరిస్తారు: మంత్రి పొన్నం

భీమదేవరపల్లి ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:

మాజీ ప్రధాని పివి స్వగ్రామ వంగరలో మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుధవారం రోజున మాజీ ప్రధాని పీవీ స్వగ్రామ లో ఉన్నఖి కైలాస కళ్యాణ క్షేత్రఖిఆలయంలో ఆలయ ప్రదక్షిణలు చేసి శివలింగానికి వేద పండితుల మంత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ ప్రాంగణంలోనేపివి సోదరుడు మనోహర్రావును కలిసి యోగ క్షేమాలు కనుక్కొని అనంతరం మంత్రి మాట్లాడుతూ వంగర చెరువు నడిబొడ్డులో వెలిసిన కైలాస కళ్యాణ క్షేత్ర ఆలయాన్ని ప్రతి సంవత్సరం మహాశివరాత్రి పర్వదినాన దర్శించుకుంటానని అన్నారు. ఆలయ అభివృద్ధి కోసం సహకరిస్తానని హామీ ఇచ్చారు. తాగు, సాగు నీటి సమస్య ఉంటే అధికారులకు తెలియజేయాలని అధికారులు వెంటనే స్పందించి నీటి సమస్యను పరిష్కరించడం కోసం సత్వర చర్యలు తీసుకోవాలని అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు అయిన చిట్టంపల్లి ఐలయ్య, అశోక్ ముఖర్జీ, కొలుగూరి రాజు, ఊస కోయిల ప్రకాష్,ఓల్లాల రమేష్, మాచర్ల సదానందం,దస్తరి కిషోర్, కాలేరుశ్రావణ్, గజ్జల సురేష్, ఈ కార్యక్రమంలో భక్తులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## నేడు ఎమ్మెల్సీ ఎన్నికలు పగడ్బంధిగా ఏర్పాటు

ప్రభాత వార్త. ఎల్కతుర్తి

మండలం కేంద్రంలో ఎమ్మెల్సీ ఎన్నికలను పగడ్బందీ ఏర్పాటు చేశామని స్థానిక తాసిల్దార్ జగత్ సింగ్ అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. గ్రాడ్యుయేట్ ఓటర్లు 901.. టీచర్స్ ఓటర్లు 29 మంది.. గ్రాడ్యుయేట్ కి 1 సెంటర్ ఎల్కతుర్తి హైస్కూల్. టీచర్స్ కి ఒక సెంటర్ ఎల్కతుర్తి హైస్కూల్.. గ్రాడ్యుయేట్ సెంటర్లకు ఒక (పీఓ) పోలింగ్ ఆఫీసర్, నలుగురు (ఏపీవో) అసిస్టెంట్ పోలింగ్ ఆఫీసర్లతో పాటు సీసీ కెమెరాల పర్యవేక్షణలో ఉంటుందని పర్యవేక్షణలో ముందస్తు పరిసరాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఏర్పాటు చేశామని ఈ సందర్భంగా అన్నారు

# శివనామస్మరణతో మారుమోగిన ఆలయాలు

**- పోటెత్తిన భక్తులు**

**- దేవాలయాల్లో ప్రత్యేక పూజలు**

ముత్తారం, ప్రభాతవార్త.

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ముత్తారం మండలంలోని పలు ఆలయాల్లో శివనామస్మరణతో మారుమోగాయి. బుధవారం తెల్లవారుజాము నుంచి ఆలయాలకు పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చారు. దీంతో ఆలయాలు కిటకిటలాడాయి. ముత్తారం మండలంలోని మచ్చుపేట బహుగుళ్ల ఆలయాలు అపర కాశిగా పేరుగాంచడంతో భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి, పుణ్యస్నానాలు ఆచరించి, మొక్కులు చెల్లించుకున్నారు. అలాగే ఖమ్మంపల్లి సమీపంలో సందరెల్లి పురాతన శివాలయంలో పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించగా, భక్తులు పాల్గొని స్వామి వారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఖమ్మంపల్లి సీతారామాంజనేయ ఆలయంలో మల్లన్న పట్నాల కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఒగ్గు పూజారులు పట్నాలు వేసి, ప్రత్యేక పూజలు నిర్వహించగా, భక్తులు పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.



# ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌కు పకడ్బందీగా ఏర్పాట్లు

**- ముత్తారం తహశీల్దార్ మధుసూదన్ రెడ్డి**

ముత్తారం, ప్రభాతవార్త.

ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌కు ముత్తారం మండలంలో పకడ్బందీగా ఏర్పాట్లు చేసినట్లు తహశీల్దార్ మధుసూదన్ రెడ్డి తెలిపారు. ముత్తారం మండల కేంద్రంలోని జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఎన్నికల పోలింగ్ కేంద్రాన్ని బుధవారం ఎంపిడిఓ సురేష్, ముత్తారం ఎస్ఐ గోపతి నరేష్‌తో కలిసి ఆయన సందర్శించి, పరిశీలించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ముత్తారం మండల పరిధిలో 17 మంది ఉపాధ్యాయులు, 754 మంది గ్రాడ్యుయేట్లు ఓటు హక్కు కలిగి ఉన్నారని తెలిపారు. ప్రతీ ఒక్కరూ తప్పనిసరిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ఉదయం 8గంటల ప్రారంభమై సాయంత్రం 4 గంటలకు ముగుస్తుందని తెలిపారు. వారి వెంట ఆర్ఐ శ్రీధర్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



# శివనామస్మరణలతో మారు మ్రోగిన శివాలయాలు

సుల్తానాబాద్ ప్రభాతవార్త:

శివరాత్రి పండుగను పురస్కరించుకొని సుల్తానాబాద్ మండలంలోని మున్సిపల్ పరిధిలోని పలు శివాలయాలతో పాటు మండలం లోని అన్ని గ్రామాల శివాలయాలు శివనామ స్మరణలతో మారు మ్రోగాయి. ఉదయాన్నే 4 గంటల నుండి దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు భక్తులు శివాలయానికి చేరుకొని శివుడికి అభిషేకము ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం నుండి రాత్రి లింగోద్భవం వరకు శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. పట్టణంలోని సాంబశివ దేవాలయంలో అర్చకులు పారువెల్లి రమేష్, పాత బజారు శ్రీ శివాలయంలో అర్చకులు వడ్లకొండ రమేష్ మహేష్, గుడి మిట్టపల్లి శివాలయంలో అర్చకులు అశోక్ ల ఆధ్వర్యంలో శివాలయాల్లో పూజలు అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు భక్తులు పలువురు పాల్గొన్నారు



# ప్రజా ఉద్యమ నాయకుడు మార్కపురి తిరుపతి వర్ధంతి

గోదావరిఖని, ప్రభాతవార్త:



ప్రజా ఉద్యమ నాయకుడు, మాజీ కౌన్సిలర్, తన ఇంటి పేరుని సిపిఐగా మార్చుకొని అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించిన మార్కపురి తిరుపతి 9వ వర్ధంతి సభను స్థానిక ఎల్‌బినగర్‌లోని సిపిఐ జెండా వద్ద శాఖ కార్యదర్శి మార్కపురి సూర్య అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గోషికమోహన్, నగర కార్యదర్శి కె.కనకరాజ్ తిరుపతి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజా ఉద్యమ నాయకుడు, నిరంతరం ప్రజా సమస్యల కోసం పోరాడుతూ కమ్యూనిస్టు పార్టీ పక్షాన మొదటిసారి కౌన్సిలర్‌గా ఎన్నికై, ప్రజావాణిని కౌన్సిల్లో విన్నవించిన వ్యక్తి తిరుపతని అన్నారు. అనేక ప్రజా సమస్యలకు పోరాటాల ద్వారా పరిష్కారం చూపిన వ్యక్తి మార్కపురి తిరుపతని అన్నారు. తన పేరు మార్కపూరి తిరుపతి అయినప్పటికీ తాను చేసినటువంటి పోరాటాలతో పార్టీలో పని చేసిన నిబద్ధతతో సిపిఐ తన ఇంటి పేరుగా మారి, సిపిఐ తిరుపతిగా పేరెన్నిక పొంది రామగుండం కార్పొరేషన్ ప్రాంతంలో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును ప్రజా ఉద్యమాల ద్వారా పొందారని వారన్నారు. ఎల్‌బి నగర్‌లో నిర్మించబోయే సిపిఐ తిరుపతి స్మారక భవన్ ఆ ప్రాంతంలో ప్రజలకు అండగా, ఉద్యమాలకు నిలయంగా మారాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర సహాయ కార్యదర్శి తాళ్లపల్లి మల్లయ్య, నాయకులు రేణిగుంట్ల ప్రీతం, రాణవేణి సుధీర్ కుమార్, ఆసాల నవీన్, సాదుల శివ, తిరుమల, బూడిద మల్లేష్, రొంటాల లింగయ్య, సదానందం, శ్రీనివాస్, మొండి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను సందర్శించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

*ఫిబ్రవరి 26, ప్రభాతవార్త వరంగల్ కలెక్టరేట్ :*

వరంగల్, ఖమ్మం,నల్లగొండ ఉపాధ్యాయ నియోజకవర్గాల ఎన్నికల పోలింగ్ నిర్వహణ కోసం సిబ్బందికి ఎన్నికల సామాగ్రి పంపిణీ నిమిత్తం ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద బుధవారం సందర్శించారు. వరంగల్ కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లో ఎన్నికల సామాగ్రి పంపిణీ తీరుతెన్నులను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. తాగునీటి వసతి, భోజన వసతి, షామియానాలు ఇతర అన్ని వసతులు ఏర్పాటు చేయగా, పి.ఓ, ఓ.పి.ఓలతో కూడిన బృందాలన్నీ హాజరయ్యాయా లేదా అని కలెక్టర్ ఆరా తీశారు. బ్యాలెట్ పద్ధతి ద్వారా పోలింగ్ ప్రక్రియను జరిపించాల్సిన తీరు గురించి, వెంట తీసుకెళ్లాల్సిన బ్యాలెట్ పత్రాలు, పోలింగ్ సామాగ్రి గురించి ప్రయోగాత్మకంగా వివరిస్తున్న తీరును గమనించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ ఎన్నికల విధులు నిర్వహించడానికి పంపిణీ కేంద్రానికి వచ్చిన పిఓ, ఓపిఓ, మైక్రో అబ్జర్వర్లు, అధికారులు పోలింగ్ లో ఎలాంటి లోటుపాట్లు, గందరగోళానికి తావులేకుండా సిబ్బందికి పోలింగ్ సామాగ్రిని పక్కాగా అందించాలని, చెక్ లిస్టు ప్రకారం ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి అందినదా, లేదా జాగ్రత్తగా పరిశీలించుకోవాలని కలెక్టర్ హితవు పలికారు.

# మంథని వార్త

## భక్తులతో పోటెత్తిన గోదావరి తీరం

**- పలు దేవాలయాల్లో ఘనంగా జరిగిన శివ కళ్యాణం**

మంథని ప్రభాత వార్త:



శివరాత్రి పర్వదినం పురస్కరించుకుని మంథని పట్టణ శివారులోని గోదావరి తీరం భక్తులతో పోటెత్తింది. బుధవారం తెల్లవారుజామునుండే మంథని పట్టణం నుండి కాకుండా మండలంలోని వివిధ గ్రామాల నుండి భక్తులు తండోపతండాలుగా గోదావరి తీరానికి చేరుకొని పవిత్ర స్నానాలు ఆచరించారు. సమీపంలోనే శ్రీ గౌతమేశ్వర స్వామి దేవాలయాన్ని దర్శించుకొని భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివరాత్రి సందర్భంగా భక్తులు గోదావరి తీరానికి తరలిరావడంతో ఏలాంటి ప్రమాదాలు జరగకుండా పోలీసులు మున్సిపల్ సిబ్బంది ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. అదేవిధంగా శివరాత్రి సందర్భంగా పట్టణంలోని శ్రీ శీలేశ్వర సిద్దేశ్వర స్వామి దేవాలయంలో, ఓంకారేశ్వర స్వామి దేవాలయంలో, శ్రీ బ్రహ్మంగారి దేవాలయంలో శివ కళ్యాణాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. శివరాత్రి సందర్భంగా పలు దేవాలయా లను విద్యుత్ దీపాలతో అలంకరించారు. పట్టణంలోని వ్యాపార కూడలిలో భక్తులతో కిటకిటలాడిపోయింది.

## ఆది దేవుని అనుగ్రహంతో అందరూ సంతోషంగా ఉండాలి

**-ఐటీ మంత్రి సోదరుడు శ్రీనుబాబు**

మంథని ప్రభాతవార్త :



మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబు సోదరులు శీను బాబు బుధవారం మంథని పట్టణం లోని శ్రీ బిక్షేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదిదేవుడు మహా శివుని అనుగ్రహంతో మంథని నియోజకవర్గం ప్రజలు అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన కోరారు. ఆయన వెంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రసాద్, మున్సిపల్ మాజీ చైర్మన్ రమ సురేష్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా చైర్మన్ ముస్కుల సురేందర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్ తో పాటు పలువురు పాల్గొన్నారు. భక్తులకు అల్పాహారం అందించిన యూత్ కాంగ్రెస్ మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని వేలాదిమంది భక్తులు పవిత్ర గోదావరి నది స్నానం ఆచరించడానికి వెళ్లి వచ్చిన భక్తులకు యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మంథని బస్ డిపో వద్ద అల్పాహారాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొ న్న ఐటీ మంత్రి శ్రీధర్ బాబు సోదరులు శీను బాబు భక్తులకు స్వయంగా అల్పాహారాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్ర పుణ్య స్థానాలు చేసి వస్తున్నా భక్తులకు అల్పాహారాన్ని అందించిన యూత్ కాంగ్రెస్ నాయకులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# శంభో శంకర హర హర మహాదేవ

గొల్లపల్లి ప్రభాతవార్త :



మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మండలంలోని శివాలయాలకు ఉదయం నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు శంభో శంకర హరహర మహాదేవ అంటూ స్వామివారి దర్శనం చేసుకున్నారు.గొల్లపల్లి మండల కేంద్రంతో పాటు మండలంలోని రాపల్లి, లోత్తునూర్ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయాలు,లక్ష్మీపురం ముక్తేశ్వర స్వామి ఆలయం, శ్రీరాముల పల్లె, రంగదాముని పల్లె, వెనుగుమట్ల మార్కండేయ ఆలయాలలో వైభవంగా శివరాత్రి ఉత్సవాలు నిర్వహించారు. స్వామివారి కి ఉదయం అర్చకులు వేద మంత్రోత్సారణ లో మధ్య పంచామృతాభిషేకం నిర్వహించారు. అనంతరం భక్తులకు సర్వదర్శనం కల్పించారు. సాయంత్రం శివపార్వతుల కల్యాణం నిర్వహించారు మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారి కల్యాణాన్ని తిలకించారు.సహస్ర బిల్వార్చన , అభిషేకం.రాత్రి ఏకాంత సేవ, పల్లకి సేవ, రాత్రి నిశి పూజ నిర్వహించారు. రంగధామునిపల్లిలో రంగనాథ స్వామి ఆలయం నుండి మార్కండేయ స్వామి ఆలయం వరకు స్వామివారి శోభాయాత్ర నిర్వహించారు.భక్తులకు ఆలయ కమిటీ మరియు దాతల సహకారంతో అన్న ప్రసాదం అందించారు.స్వామివారి దర్శనం చేసుకున్న ఫస్ట్ అడిషనల్ జడ్జి,ప్రభుత్వ విప్‌రాపల్లి లోని రాజరాజేశ్వర స్వామి ఆలయంలో స్వామివారిని జగిత్యాల ఫస్ట్ అడిషనల్ జడ్జ్ ఎస్ నారాయణ దర్శనం చేసుకున్నారు ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వారికి శాలువాతో సత్కరించారు.లక్ష్మీపుర్ లోని ముక్తేశ్వర స్వామి వారిని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దర్శనం చేసుకొని ప్రత్యేక పూజలు చేశారు వారికి ఆలయ అర్చకులు కమిటీ ఆధ్వర్యంలో పూర్ణకుంభంతో స్వాగతం పలికి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేసి శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమాలలో ఆలయ కమిటీల సభ్యులు, గ్రామస్తులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు




## శివ నామ స్మరణతో కిటకిటలాడిన ఆలయాలు

**-కోటేశ్వర స్వామిని దర్శించుకున్న ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

వెల్గటూర్ ప్రభాతవార్త:





మహాశివరాత్రి పర్వదినాన మండలంలోని ఆలయాలు బుధవారం శివనామ స్మరణంతో భక్తులతో కిటకిటలాడాయి, శైవక్షేత్రమైన కోటి లింగాలలో నాలుగు గంటల నుండి గోదావరి పుణ్యస్నానాలు ఆచరించి, కాశీ లింగం నవగ్రహాల దగ్గర. భక్తులు పూజలు నిర్వహించారు, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లను సజావుగా అధికారులు నిర్వహించారు.

# వైభవంగా శివరాత్రి ఉత్సవాలు

### ఉత్సవాల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్

పెగడపల్లి , ప్రభాతవార్త:

మండల కేంద్రంలో శ్రీ రాజరాజేశ్వర ఆలయంలో, వెంగళాయ పేట్ గ్రామ శివాల యంలో బుధవారం శివరాత్రి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. భక్తులు దర్శనానికి పోటె త్తారు. ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వెంగళాయిపేట, పెగడపల్లి గ్రామాల్లో ఉన్న శివాలయాల్లో ప్రత్యేక పూజలు చేసి , కోడె మొ క్కులు తీర్చుకున్నారు. పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ పెగడపల్లి శివాలయం లో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ వోరుగుల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బుర్ర రాములు గౌడ్, నాయకులు కడారి తిరుపతి, ఇస్లావత్ రవి



నాయక్, చాట్ల విజయ భాస్కర్,తడగొండ రాజు, పూసాల తిరుపతి, గంద్ర వెంకటరావు, చెట్ల కిషన్, దీకొండ మహేందర్ , ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## హోరా హోరీగా ఎడ్ల బండ్ల పోటీలు

గొల్లపల్లి ప్రభాతవార్త :



మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా గొల్లపల్లి మండలంలోని రాపల్లి, లక్ష్మీపూర్ గ్రామాలలో ఆలయ కమిటీల ఆధ్వర్యంలో ఎడ్లబండ్ల పోటీలు నిర్వహించారు.రాపల్లిలో నిర్వహించిన ఎడ్లబండ్ల పోటీలను జగిత్యాల ఫస్ట్ అడిషనల్ జడ్జ్ ఎస్ నారాయణ ప్రారంభించారు.ఈ పోటీలలో సీతారాంపల్లి కి చెందిన దేబ్బేటసాయి వెంకటి మొదటి బహుమతి గెలుపొందగా, వేణుగుమట్లకి చెందిన నేరెళ్ల నరేష్ గౌడ్ రెండో బహుమతి, చర్లపల్లి చెందిన మాదాసు వెంకట శివ తృతీయ బహుమతి గెలుపొందారు. లక్ష్మిపూర్ లో జరిగిన ఎడ్లబండ్ల పోటీలలో తిరుమలాపూర్ కు చెందిన షేక్ అయాన్ మొదటి బహుమతి గెలుపొందారు. రెండవ, మూడవ బహుమతులు ఎడ్లబండ్లు ఒకే సమయంలో రావడంతో ఇరువురికి రెండవ, మూడో బహుమతులు జగదేవ్ పేటకు చెందిన అజయ్,అగ్గిమల్ల చెందిన స్వామి లకు అందజేశారు. పోటీలలో పెద్ద ఎత్తున ఎడ్ల బండ్లు పాల్గొన్నాయి. పోటీలను తిలకించడానికి వివిధ గ్రామాల నుండి తరలి వచ్చారు.గెలుపొందిన వారికి వారికి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమాలలో నిర్వాహకులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు

## అంగరంగ వైభవంగా పార్వతి పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవం

శివ నామ స్మరణతో మారు మోగిన ఆలయం

ఎండపల్లి ప్రభాతవార్త:



మండలంలోని మహా శివరాత్రి పర్వదినాన ,మహా శివరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగిన వేళ, కొండా పూర్ గ్రామంలో,శివాజీ సేనా కమిటీ నిర్వహణలో గ్రామ ప్రజలు భక్తుల సహకారంతో శ్రీ విశ్వేశ్వర భక్తంజనేయ స్వామి ఆలయం లో, శ్రీ పార్వతి పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవం ప్రముఖ వేదపండితులు మంత్రోచ్చారణ ల మధ్య , అంగరంగ వైభవంగా జరిగింది.కన్నుల పండుగగా జరిగిన కళ్యాణ మహోత్సవం భక్తులు తని వితీరా చూసి తరించిపోయారు,తద్వారా ఆలయం వచ్చిన భక్తులతో కిట కిట లాడుతూ శివ నామ స్మరణతో మారు మ్రోగింది, అనంతరం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆ స్వామి వారిని వేడుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు

## ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాల ఏర్పాటు

గొల్లపల్లి ప్రభాతవార్త :

ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ గ్రాడ్యుయేట్స్ అండ్ టీచర్స్ పోలింగ్ కేంద్రాలను గొల్లపల్లి మండల కేంద్రంలోని బాయ్స్ హై స్కూల్లో ఏర్పాటు చేసినట్లు తాహసిల్దార్ వరందన్ తెలిపారు. గ్రాడ్యుయేట్స్ ఓటర్లు 1437 వీరికి రెండు పోలింగ్ కేంద్రాలు 208,209 ఏర్పాటు చేశారు. 12 మంది టీచర్ల ఓటర్లకు గాను పోలింగ్ కేంద్రం 135 లో ఓటు హక్కును వినియోగించుకోవడానికి ఏర్పాట్లు పూర్తి చేశారు. పోలింగ్ ఉదయం 8 గంటల నుండి నాలుగు గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని తాసిల్దార్ కోరారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎస్సై చిర సతీష్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు

## భక్తులకు ఉచితంగా మజ్జిగ, తాగునీరు పంపిణీ

ఎండపల్లి ప్రభాతవార్త:



మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఉమ్మడి వెల్గటూర్ మండలంలోని కోటిలింగాలలోని కోటేశ్వర స్వామివారి దర్శనానికి విచ్చేస్తున్న భక్తులకు దాహార్తిని తీర్చేందుకు వైశ్య వికాస వేదిక అధినేత, తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కార్యదర్శి కాచం సత్యనారాయణ ఆద్వర్యంలో అంబారీ పేటకు చెందిన తెలంగాణ ఆర్యవైశ్య పేద కుటుంబాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సముద్రాల రమేష్ గుప్తా.సమక్షంలో భక్తుల సౌకర్యార్థం ఉచితంగా తాగునీరు, మజ్జిగ అందజేసి తమ వితరణ చాటుకున్నారు,

## పలు దేవాలయాలను దర్శించుకున్న అడ్లూరి

ధర్మారం ప్రభాతవార్త:

ధర్మారం మండలం ధర్మపురి మహా శివరాత్రి సందర్భంగా ధర్మారం మండలలోని మేడారం,రచ్చపెల్లి, కటికనపేల్లి గ్రామాల్లోని శివాలయాలను బుధవారం రోజున ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సందర్శించి మహాశివుడిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు కమిటీ సభ్యులు స్వామి వారి తీర్థ ప్రసాదాలను వారికి అందజేసి శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్సీ ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాటు

**-15 జిల్లాలో మొత్తం 773 పోలింగ్ స్టేషన్లు**
**-కంట్రోల్ రూమ్ నుండి నిరంతర పర్యవేక్షణ**
**-ప్రశాంతంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి**
**-ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి**

కరీంనగర్,ప్రభాతవార్త:





మెదక్ నిజామాబాద్ కరీంనగర్ఆదిలాబాద్ పట్టభద్రుల, ఉపాధ్యాయ నియోజకవర్గాల ఈనెల 27న జరగనున్న పోలింగ్ ప్రక్రియకు పకడ్బందీ ఏర్పాట్లు పూర్తయినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. బుధవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన ఎన్నికల మెటీరియల్, బ్యాలెట్ బాక్సుల డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్లను కలెక్టర్ సందర్శించారు. ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ప్రిసైడింగ్ అధికారులకు సిబ్బందికి, అధికారులకు దిశా నిర్దేశం చేశారు. జిల్లాలోని పోలింగ్ కేంద్రాలకు వెళ్లే రూట్ మ్యాప్ పై రూట్ ఆఫీసర్లతో చర్చించారు. బ్యాలెట్ బాక్సుల లాకింగ్ సిస్టం, సీలింగ్ పై మరోసారి అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. పోలింగ్ మెటీరియల్ సరిచూసుకోవాలని తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన పలు అంశాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెల్లడించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి 56 మంది, ఉపాధ్యాయ స్థానానికి 15 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నట్లు తెలిపారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్లు 3లక్షల 55 వేల 159 ఉన్నారని పేర్కొన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్లు 27 వేల 88 మంది ఉన్నారని తెలిపారు. అన్ని జిల్లాలలో కలిపి 499 గ్రాడ్యుయేట్ పోలింగ్ స్టేషన్లు, 274 టీచర్స్ పోలింగ్ స్టేషన్లో ఉన్నాయని వివరించారు. 93 కామన్ పోలింగ్ స్టేషన్లు ( గ్రాడ్యుయేట్స్, టీచర్స్) ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మొత్తంగా అన్ని జిల్లాల్లో 773 పోలింగ్ స్టేషన్లో ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. కరీంనగర్ జిల్లాలో: కరీంనగర్ జిల్లాలో 71 వేల 545 మంది గ్రాడ్యుయేట్ ఓటర్లు ఉండగా, 4 వేల 305 మంది టీచర్స్ ఓటర్లు ఉన్నారు.మొత్తం 103 పోలింగ్ స్టేషన్లలో పోలింగ్ జరుగుతుంది. 85 గ్రాడ్యుయేట్ పోలింగ్ స్టేషన్లు కాగా, 18 ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని తెలిపారు. రెవెన్యూ డివిజన్లో వారీగా పరిశీలిస్తే కరీంనగర్ రెవెన్యూ డివిజన్లో 69 గ్రాడ్యుయేట్, 12 టీచర్ పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని తెలిపారు. హుజురాబాద్ రెవెన్యూ డివిజన్లో 16 గ్రాడ్యుయేట్ 6 టీచర్స్ ఎమ్మెల్సీ పోలింగ్ స్టేషన్లు ఉన్నాయన్నారు. కరీంనగర్ జిల్లాలో మొత్తం 103 మంది ప్రిసైడింగ్ ఆఫీసర్లు, 312 మంది పోలింగ్ ఆఫీసర్లు, 36 మంది రిజర్వు సిబ్బంది, మొత్తం 451 మంది పోలింగ్ విధుల్లో ఉన్నారని తెలిపారు. జిల్లాలో 36 మంది మైక్రో అబ్జర్వర్లు, 12 మంది సెక్టార్ ఆఫీసర్లు విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ ఎన్నికలలో ఓటర్లు ఓటు వేసేందుకు ఓటరు గుర్తింపు కార్డుతో పాటు, కేంద్ర ఎన్నికల సంఘం అనుమతించిన 12 రకాల గుర్తింపు కార్డులలో ఏదో ఒకదానిని చూపించి వారి ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఈ నెల 27న ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 4వరకు పోలింగ్ జరుగుతుందన్నారు. పోలింగ్ ముగిసిన అనంతరం అన్ని జిల్లాల నుండి బ్యాలెట్ బాక్సులను కట్టుదిట్టమైన భద్రత మధ్య కరీంనగర్లోని అంబేద్కర్ స్టేడియంలో గల రిసెప్షన్ సెంటర్కు తరలిస్తామని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రత తో 144 సెక్షన్ అమలు ఉంటుందని తెలిపారు. సీసీ కెమెరాల నిఘా తో పాటు కంట్రోల్ రూమ్ నుండి నిరంతర పర్యవేక్షణ ఉంటుందని వివరించారు. ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.

**ప్రత్యేక సెలవు**

గ్రాడ్యుయేట్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం నమోదిత ఓటర్లుగా ఉన్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగులు తమ ఓటు వినియోగించుకునేందుకు ప్రత్యేక సెలవు వర్తిస్తుందని తెలిపారు. వ్యాపార, వాణిజ్య, పారిశ్రామిక సంస్థ లేదా ఇతర అన్ని ప్రైవేట్ మేనేజ్మెంట్, అథారిటీలలో పని చేస్తూ గ్రాడ్యుయేట్ ఓటు హక్కు ఉన్న ఉద్యోగులు, కార్మికులు సైతం వారి ఓటు హక్కును వినియోగించుకునేందుకు యాజమాన్యాలు అనుమతి, వెసులుబాట్లు ఇవ్వాలని కోరారు. ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ సెంటర్ వద్ద జిల్లా కలెక్టర్ తో పాటు అడిషనల్ కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీ కిరణ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, ఆర్డీవో మహేశ్వర్, ఇతర జిల్లా అధికారులు ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించారు.

# హుజురాబాద్ డివిజన్లో... అంత ఊరూరా శివోహం... శివోహం..

## ఆలయాలకు పోటెత్తిన భక్తజనం.. ఊరూరా శివకళ్యాణాలు

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:



సృష్టికే ఆదిదేవుడైన మహాశివుడు లయకారకుడుగా.. యావత్తు భూ మండలాన్ని తన కనుచూపులతో శాసించే లోక కంఠకుడు శివరాత్రి పర్వదినాన లింగోద్భవ సమయంలో ఆవిర్భావించి సృష్టిలోని మూడు కోట్ల జీవరాసులను కర్మానుసారంగా శాసిస్తున్న ఈ పర్వదినం మహా శివరాత్రి సందర్భంగా కరీంనగర్ జిల్లా హుజురాబాద్ డివిజన్ పరిధిలోని జమ్మికుంట, హుజురాబాద్, కమలాపూర్, ఇల్లందకుంట, వీణవంక, సైదాపూర్, శంకర పట్నం మండలాలలో బుధవారం అర్ధరాత్రి నుండి మండల కేంద్రాలు మొదలుకుని, గ్రామాలలో ఉన్న శివాలయాలలో రెండు రోజులు ముందుగానే విద్యుత్ దీపాలతో సర్వ ంగా సుందర ంగా అలంకరించబడ్డాయి. ఆదిదేవుని ఆశీస్సుల కోసం శివభక్తులు, పిల్లలు మొదలుకుని వృద్ధుల వరకు ఆలయాలలో ఈశ్వరునికి అభిషేకం గావించేందుకు పవిత్ర జలం, పాలు, పెరుగు, నెయ్యి, తేనే, పంచదార, పలు రకాల ఫల రసాలతో గ్రామాగ్రామాన శివలిం గాలను భక్తజనం అభిషేకాలతో ముంచెత్తారు. మైకులు, లౌడ్ స్పీకర్లు శివనామస్మరణతో హోరెత్తాయి. అర్ధరాత్రి నుండే అభిషేకాలు, మధ్యాహ్నం 1గంట వరకు అనేక గ్రామాలలో శివాలయం ముందు దర్శనమిచ్చాయి. అనంతరం శివాలయాలలో ఆలయ పాలకవర్గాల ఆధ్వర్యంలో శివపార్వతుల కళ్యాణోత్సవాలు వేద మంత్రోచ్ఛరణల మధ్య అంగరంగ వైభవంగా జరిగాయి. గ్రామాలలో శివ కళ్యాణాలలో పాల్గొనే దుకు ఈశ్వరుడు (శివుడు) తరువున కొన్ని జంటలు, తల్లి పార్వతి దేవి తరువున మరికొన్ని జంటలు పసుపు, కుంకుమలు, మట్టెలు మంగళసూత్రాలు, పట్టు వస్త్రాలతో ఆది దేవుని ముందు ఆసీనులై గంటలపాటు జరిగిన కళ్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులు భక్తిపరావశంలో మునిగి తేలిపోయారు. హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్బాబు దంపతులు, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి, కరీంనగర్ జిలా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి వారి అనుచర వర్గాలు ఉదయం 7గంటల నుండి రాత్రి 9గంటల వరకు 5మండలాల పరిధిలో ఉన్న అనేక శివాలయాలను దర్శించుకుని, ఆది దేవతలకు మొక్కులు చెల్లించు కున్నారు. ఒడితల ప్రణవ్బాబు హుజు రాబాద్ మండలంలోని బోర్నపల్లి గ్రామంలోని పురాతన శివాలయం పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. జమ్మికుంట పట్టణంలోని విశ్వేశ్వర ఆలయం, ఆబాది మహాలింగేశ్వర స్వామి ఆలయం, చెల్పూర్ గ్రామంలోని మహా దేవుని శివాలయం, హుజురాబాద్ పట్టణంలోని శివాలయం, కమలాపూర్ మండల కేంద్రంలోని శివాలయం, మర్రిపల్లిగూడెం, వావిలాల, వీణవంక, గ్రామాలలోని శివాలయాలలో శివభక్తులు వేల సంఖ్యలో దర్శించుకుని, శివనామస్మరణతో శివోహం.. శివోహం.. అంటూ హోరెత్తించారు. రాత్రి 7గంటల నుండి ఉదయం తెల్లావారుజాము వరకు డివిజన్ పరిధిలోని అన్ని శివాలయాలలో భక్తులు ఉపవాస దీక్షలు చేసారు. అర్ధరాత్రి 12గంటల సమయంలో లింగోద్భవ సమయంలో మహాదేవునికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా హుజురాబాద్ అసిస్టెంట్ పోలీస్ కమీషనర్ సిహెచ్ శ్రీనివాస్జీ, సిఐలు వరంగంటి రవి, తిరుమల్గౌడ్ల ఆధ్వర్యంలో ఎస్సైలు, పోలీస్ సిబ్బంది ప్రత్యేక భద్రత ఏర్పాట్లు చేసారు.



## తెలంగాణ ఆడ బిడ్డకు
# గాజులు కొనిచ్చిన చల్మెడ

వేములవాడ టౌన్ ప్రభాతవార్త:



దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి సన్నిధికి మహాశివరాత్రి పర్వదినాన విచ్చేసిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మడ లక్ష్మీనరసింహారావు గారు ఆడబిడ్డ ఇంటికి వచ్చిందని సంతోషంతో బద్ది పోచమ్మ వద్ద పూజలు నిర్వహించుకునే అనంతరం అక్కడున్న దుకాణ సముదాయాలు తిరిగి కాసేపు భక్తులతో నగరవాసులతో ముచ్చటించి అక్కడ చిరు వ్యాపారుల వద్ద గాజులు కొని తెలంగాణ ఆడబిడ్డకు ఇచ్చారు. దీంతో కవితక్క పట్టలేని సంతోషంతో వేములవాడకు విచ్చేసిన నాకు ఆడబిడ్డగా స్వాగతం పలికారని సంతోషం వ్యక్తం చేసింది.

## ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను
## పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్

కోరుట్ల, ప్రభాతవార్త:



కోరుట్ల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల,మేడిపల్లి మండల కేంద్రంలోని జిల్లా ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నేడు జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ కేంద్రాలలో ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలని సిబ్బందికి పలు పోలింగ్ కేంద్రాలలో సూచనలు చేశారు. పోలింగ్ నిర్వహణ కోసం పూర్తి స్థాయిలో అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని, పోలీస్ స్టేషన్లో వద్ద బిఎన్ఎన్ఎస్ యాక్ట్ (144) సెక్షన్ అమల్లో ఉంటుందని ఎవరైనా సరే ఎన్నికల నియమవళిని తప్పనిసరి సరిగా పాటించాలని అన్నారు. ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహణ జరుగుతుందని, ప్రతి ఒక్క పట్టభద్రులు, ఉపాధ్యాయులు, టీచర్స్ తమ యొక్క ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. కలెక్టర్ వెంట ఆర్డీవో, జీవాకర్ రెడ్డి, ఎమ్మార్వో , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన సిపి

కాల్వ శ్రీరాంపూర్-ప్రభాతవార్త:



కాల్వ శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్లో బుధవారం రామగుండం సిపి శ్రీని వాసులు తనిఖీ చేశారు రికార్డులను పరిశీలించి న అనంతరం ఎమ్మెల్సీ పోలింగ్ బూతులను పరిశీలించారు పోలింగ్ బూతుల దగ్గర బందోబస్తు ఉంచాలని ఎలాంటి సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేయాలని స్థానిక ఎస్సై వెంకటేష్ ఆదేశించారు పట్టభద్రులు తమ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు స్థానిక పోలీసులకు సహకరించాలని ఆయన అన్నారు ఈకార్యక్రమంలో ,పెద్దపల్లి డిసిపి మేడం చెతన ఐపీఎస్ పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ సుల్తానాబాద్ సిఐ సుబ్బారెడ్డి , పెద్దపల్లి సిఐ ప్రవీణ్ కుమార్ కాల్వ శ్రీరాంపూర్ ఎస్సై వెంకటేష్ లో పాల్గొన్నారు.